


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం,
ఆగస్టు 23, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## దేశానికి గుదిబండగా మోడీ ద్వయం


- అప్పులకుప్పగా మార్చి అనుయాయులకు పంపకం
- దేశానికి రూ.183 లక్షల కోట్ల అప్పులు చేసి పెట్టారు.
- పరివారాన్ని కాపాడుకునే పనిలోనే మోడీ
- ఈడీ కార్యాలయం ముందు ధర్నాలో సీఎం రేవంత్
- బీఆర్ఎస్ ఉచ్చులో పడొద్దని రైతులకు సూచన
- అందరికీ రుణమాఫీ చేస్తామని హామీ




హైదరాబాద్, ఆగస్ట్ 23 :

అదానీ వ్యవహారాన్ని చట్టసభల్లో రాహుల్ గాంధీ బయటపెట్టారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. కేంద్ర దర్యాప్తు సంస్థల్ని తమ గుప్పిట్లో పెట్టుకుని కొందరికే లబ్ది చేకూరేలా వ్యవహరిస్తున్న ప్రధాని మోదీ, కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్‌షా విధానాలకు నిరసనగా దేశంలోని అన్ని ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కార్యాలయాల ఎదుట కాంగ్రెస్ పార్టీ గురువారం ఆందోళనలు నిర్వహించింది. ఇందులో భాగంగా హైదరాబా ద్‌లోని ఈడీ కార్యాలయం వద్ద చేపట్టిన ధర్నాలో సీఎం పాల్గొని మాట్లాడారు. 'దేశానికి రూ.183 లక్షల కోట్ల అప్పులున్నాయి. 16 మంది ప్రధానులు చేసిన అప్పుల కంటే నరేంద్ర మోదీ రెండిరతలు ఎక్కువ చేశారు. మోదీ తన పరివారాన్ని కాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. దేశాన్ని మోదీ, అమిత్‌షా, అదానీ, అంబానీ

మిగతా 2 లో



ఆందోళన చేస్తున్న వైద్యులు విధులకు హాజరుకావాలని సూచన చేసింది సుప్రీంకోర్టు. మీ ఆందోళన కారణంగా పేదలు నష్టపోకూడదని, వెంటనే విదుల్లోకి రావాలని ఆదేశించింది. మీపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా చూస్తామని సీజేఐ ధర్మా సనం స్పష్టం చేసింది.దేశవ్యాప్తంగా సంచలనం రేపిన కోల్‌కతా డాక్టర్ హత్యాచార ఘటనపై సుప్రీంకోర్టు గురువారం విచారణ చేపట్టింది. విచారణ జరుపుతున్న సుప్రీంకోర్టు ధర్మాసనానికి స్టేటస్ రిపోర్ట్ దాఖలు చేసిం ది సీబీఐ. సీల్ కవర్‌లో రిపోర్ట్‌ను అందజేసింది. కేసు దర్యాప్తు పురోగతిని నివేదికలో ప్రస్తావించింది. ఇదిలా వుండగా ఆందోళన చేస్తున్న డాక్టర్లు విధులకు హాజరు కావాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.


- న్యూఢిల్లీ, ఆగస్ట్ 22

# తక్షణమే విధుల్లో చేరండి

- మీ ఆందోళనతో పేదలు నష్టపోకూడదు
- మీపై చర్యలు తీసుకోకుండా చూస్తాం
- వైద్యులకు సుప్రీంకోర్టు సూచన

## క్రైమ్ సీన్ మొత్తం మార్చేశారు

- కోల్‌కతా హత్యాచార ఘటనపై సీబీఐ స్టేటస్‌కో రిపోర్ట్
- దర్యాప్తు సవాల్‌గా మారిందని వెల్లడి
- రేప్, మర్డర్ కేసును కప్పిపుచ్చే యత్నం
- సుప్రీంకు కీలక వివరాలు వెల్లడించిన సీబీఐ
- డాక్టర్లు విధుల్లో చేరాలని సీజేఐ సూచన



పశ్చిమాసియాలో సంక్షోభాలు

## ఆందోళనకరం

- యుద్ధక్షేత్రంలో సమస్యకు పరిష్కారం లభించదు
- పోలండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్‌తో భేటీలో ప్రధాని మోడీ

2 లో..




7 లో..

పార్టీ గుర్తు, జెండాను ఆవిష్కరించిన

## దళపతి విజయ్

పార్టీ శ్రేణులతో కలిసి ప్రతిజ్ఞ చేసిన నటుడు




అన్నిరంగాల్లో కాంగ్రెస్

## సర్కార్ విఫలం

సరైన సమయంలో కెసిఆర్ ప్రజల్లోకి వస్తారు

పంచాయితీ ఎన్నికల నిర్వహణకు భయపడుతున్న కాంగ్రెస్

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ విమర్శలు

.. వివరాలు 2లో

## చెక్‌లిస్టుపై సంతకం కోసం ఒత్తిడి చేశారు



కాళేశ్వరం సీఈ లేఖ

ఇచ్ఛాకే సంతకం చేశా

సీడీఓ రిటైర్డ్ సీఈ నరేందర్‌రెడ్డి వెల్లడి

జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ప్రశ్నలకు సమాధానం

## ఎమ్మెల్సీ కవితకు అస్వస్థత..

### ఢిల్లీ ఎయిమ్స్‌లో వైద్య పరీక్షలు



న్యూఢిల్లీ, ఆగస్టు 22 : ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయి తిహాడ్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మళ్లీ అస్వస్థతకు గురయ్యారు. ఆమెకు గురువారం ఢిల్లీ ఎయిమ్స్‌లో వైద్య పరీక్షలు నిర్వహించి, తిరిగి జైలుకు తీసుకొచ్చారు. ఆమె కొంతకాలంగా గైనిక్ సమస్యలతో బాధపడుతున్నారు. దీనికి

మిగతా 2 లో



రుణమాఫీపై నిజస్వారూపం

## బయటపడింది

రేవంత్ మోసం..కాంగ్రెస్ పాపంలా మాఫీ

ఇంకా 22లక్షల మందికి రుణమాఫీ కాలేదు

జనగామ ధర్నాలో హరీష్ రావు విమర్శలు

.. వివరాలు 2లో

## ఢిల్లీకి రేవంత్, ఉత్తమ్, మున్షీ

ప్రత్యేక విమానంలో హస్తినకు..

నేడు వెళ్లనున్న డిప్యూటీ సీఎం భట్టి

అధిష్ఠానం పెద్దలతో భేటీ కోసమే అంటున్న గాంధీ భవన్ వర్గాలు

పీసీసీ చీఫ్ ఎంపిక, నామినేటెడ్ పోస్టుల వ్యవహారం ఓ కొలిక్కి వచ్చే అవకాశం



# మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం

తీవ్రంగా గాయపడ్డవారికి 50 లక్షలు..

స్వల్పంగా గాయాలైన వారికి 25 లక్షలు

మృతుల కుటుంబాలకు సీఎం ఓదార్పు

ఆస్పత్రుల్లో క్షతగాత్రులకు పరామర్శ

బాధితులకు పరిహారం కంపెనీయే చెల్లిస్తుంది

ఎంత ఖర్చయినా క్షతగాత్రులకు వైద్యం అందిస్తాం

ఎసెన్షియా కంపెనీ రెడ్ కేటగిరీ జాబితాలో ఉంది

ప్రమాదంపై ఉన్నత స్థాయి కమిటీతో విచారణ

పరిశ్రమల్లో భద్రతా చర్యలు పటిష్ఠం చేస్తాం

సెజ్‌ల వద్ద బర్న్స్ ఆస్పత్రుల ఏర్పాటుకు యోచన

గత ఐదేళ్లలో పాలనా వ్యవస్థలు నిర్వీర్యం: సీఎం



# సకాలంలో రైతులకు రెండు లక్షలు రుణమాఫీ చేయాలి

## మాజీ ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్



వార్త మిర్రర్ శంషాబాద్ : అర్హులైన రైతులందరికీ సకాలంలో రెండు లక్షల రూపాయలు రుణమాఫీ వెంటనే అమలు చేయాలని శంషాబాద్ మండలం మాజీ ఎంపీపీ విద్యాల జయమ్మ శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు గురువారం శంషాబాద్ పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం తెలుగు తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రుణమాఫీ జరిగిందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మభ్యపెట్టడానికి ప్రయత్నిస్తుందని మండిపడ్డారు రైతులను ఆదుకున్న ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే అది కెసిఆర్ ప్రభుత్వమే అని గుర్తు చేశారు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండానే ప్రజలను తప్పు త్రోవ పట్టిస్తున్నారని విమర్శించారు రుణమాఫీ కానీ రైతులకు రుణాలు మాఫీ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ బుర్కుంట సతీష్, ప్రధాన కార్యదర్శి మోహన్ రావు, కో ఆప్షన్ గౌస్ పాషా,చిన్న గండు రాజేందర్, బిక్షపతి యాదవ్, పరంధాములు, జంగారావు, మహేష్, కొమ్ము గోపాల్, లింగం బిక్షపతి, ప్రశాంత్, అశోక్,క్రాంతి, జంగయ్య మహేష్, శివ, భాస్కర్, రమేష్, జనార్ధన్,తదితరులు పాల్గొన్నారు

# రేవంత్.. నీ పాపానికి ప్రాయశ్చిత్తం చేసుకో!

## సీఎం పాపం ప్రజలకు తాకకుండా యాదగిరిగుట్టలోపరిహార పూజలు ఆలేరు, జనగామలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి నిరసన



యాదాద్రి భువనగిరి/జనగామ, ఆగస్టు 22 : రుణమాఫీ విషయంలో రైతులను మోసం చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలకు క్షమాపణ చెప్పాలని మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. పాప పరిహారం కోసం తాను ఒట్టు పెట్టిన దేవుళ్ల వద్దకు వెళ్లి ప్రాయశ్చిత్తం చేసుకోవాలని సూచించారు. రుణమాఫీపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో దగా పడుతున్న రాష్ట్ర రైతాంగానికి అండగా నిలబడేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ త్వరలో రైతుయాత్ర చేపడుతారని వెల్లడించారు. గురువారం ఆయన పలువురు బీఆర్ఎస్ నేతలతో కలిసి యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయ తూర్పు గోపురం వద్ద పాప పరిహార పూజలు చేశారు. అనంతరం గర్భగుడిలో స్వామివారిని దర్శించుకున్నారు. ఆ తర్వాత హరిత హోటల్‌లో మీడియాతో మాట్లాడారు. ఆ తరువాత ఆలేరు పట్టణం లో బీఆర్ఎస్ నిర్వహించిన రైతు ధర్నాలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో జనగామలో నిర్వహించిన ఆందోళన కార్యక్రమంలో ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దేవీప్రసాద్, రాకేశ్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో హరీశ్‌రావు మాట్లాడుతూ.. అధికారంలోకి రాగానే ఏకమొత్తంలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తానని, రైతుల రుణం తీరుస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డి ఇప్పుడు రైతులతో రణం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అక్రమ కేసులతో వేధిస్తున్నదని దుయ్యబట్టారు. చివరి రైతు వరకూ రుణమాఫీ అయ్యేదాకా రైతులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆగస్టు 15లోగా మాఫీ చేస్తానని యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిపై ఒట్టు వేసి, మోసం చేశారని, రేవంత్‌రెడ్డి పాపం చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. పాలకుడు పాపం చేస్తే ప్రజలకు అరిష్టమని పేర్కొన్నారు. సీఎంను క్షమించాలని, ప్రజలను ఆశీర్వదించాలని స్వామివారిని వేడుకున్నట్టు చెప్పారు. అన్ని రకాల వడ్లకు బోనస్, రైతుభరోసా, పూర్తిస్థాయి రుణమాఫీ అయ్యేంత వరకు పోరాడేలా బీఆర్ఎస్‌కు శక్తిని ప్రసాదించాలని లక్ష్మీనరసింహుడిని కోరినట్టు తెలిపారు. రేవంత్‌రెడ్డి ప్రమాణం చేసిన ఆలయాలు, మెదక్ చర్చి, జహంగీర్‌పీర్ దర్గా వంటి అన్ని చోట్లకూ వెళ్లి దేవుళ్లను ప్రార్థిస్తామని స్పష్టంచేశారు. ముఖ్యమంత్రికి రుణమాఫీపై మాట్లాడే మొహం లేక మీడియాతో మాట్లాడాలంటూ మంత్రులను కాళ్లావేళ్లా పడుతున్నారని ఎద్దేవా చేశారు.

### రేవంత్ రెడ్డిని క్షమించండి.. తెలంగాణ ప్రజలను దీవించండి

'డిసెంబర్ 7న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పింది రేవంత్‌రెడ్డా? కాదా? డిసెంబర్ 7న ఎందుకు మాఫీ చేయలేదు? గద్దెనెక్కాక రుణమాఫీ మర్చిపోయిండు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీల హామీలతో ప్రజలను మోసగించిండు. పార్లమెంట్ ఎన్నికలు వచ్చేసరికి ఆరు గ్యారెంటీలను ప్రజలు నమ్మడం లేదని చివరికి దేవుళ్ల మీద ఒట్లు పెట్టే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆగస్టు 15లోపు రుణమాఫీ చేసి తీరుతానని ఏ ఊరికి పోతే ఆ ఊరు దేవుడి మీద ఒట్టు పెట్టిండు.. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిపై కూడా ఒట్టు పెట్టిండు. నర్సన్న తెలంగాణ కొంగుబంగారం. ఎంతో మహిమ గల దేవుడు. ఆయన మీద ఒట్టు పెట్టి మాట తప్పితే క్షమించరాని నేరం. పాలకుడే పాపం చేసి మాట తప్పడం వల్ల ప్రజలకు, రాష్ట్రానికి అరిష్టం వాటిల్లవద్దని స్వామివారిని దర్శించుకున్నాం. ఈ పాపాత్ముడిని, దుర్మార్గుడిని, దివాలాకోరు ముఖ్యమంత్రిని క్షమించండి. రేవంత్‌రెడ్డి చేస్తే శిక్ష ప్రజలకు పడవద్దని.. తెలంగాణ ప్రజలను దీవించండని స్వామివారిని వేడుకున్నాం. ఆగస్టు 15లోగా రుణమాఫీ చేస్తామని దేవుడి మీద ఒట్టు వేసి చేయకపోవడం మోసం కాదా? రైతులనే కాదు.. దేవుడిని కూడా రేవంత్‌రెడ్డి మోసం చేసిండు. దైవ ద్రోహానికి పాల్పడ్డారు' అని హరీశ్‌రావు విమర్శించారు.



## నకిలీ ఔషధాల తయారీదారులపై డీసీఏ కొరడా

### ::: ఘరానా నేరగాడి అరెస్ట్

నకిలీ మందులు తయారు చేస్తూ.. తప్పించుకు తిరుగుతున్న ఘరానా నేరస్తుడిని డీసీఏ అధికారులు పోలీసుల సహకారంతో అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. డీసీఏ డీజీ వి.బి.కమలాసన్‌రెడ్డి కథనం ప్రకారం.. నకిలీ ఔషధాలు తయారు చేస్తూ తప్పించుకు తిరుగుతున్న పి.లక్ష్మీనర్సయ్యపై రాష్ట్రంలోని పలు చోట్ల నాన్ బెయిలెబుల్ వారెంట్లు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే నకిలీ మందుల తయారీ కేసుల్లో సదరు నిందితుడు మోస్ట్ వాంటెండ్ లిస్టులో ఉన్నాడు. గత కొంత కాలంగా తప్పించుకు తిరుగుతున్న లక్ష్మీనర్సయ్యను నిజామాబాద్ డీసీఏ అధికారులు స్థానిక పోలీసుల సహకారంతో కాచిగూడలోని ఒక లాడ్జిలో అరెస్టు చేశారు. అనంతరం కామారెడ్డిలోని జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరు పర్చారు. కోర్టు ఆదేశాల మేరకు నిందితుడిని నిజామాబాద్ సెంట్రల్ జైలుకు తరలించారు. గత కొన్ని సంవత్సరాలుగా నిందితుడు నకిలీ మందులు తయారు చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాడు. దీనిపై దృష్టిపెట్టిన డీసీఏ అధికారులు లక్ష్మీనర్సయ్యపై కేసులు నమోదు చేశారు. నిందితుడిపై రాష్ట్ర వ్యాప్తంగా 15 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఒక్క నిజామాబాద్‌లోనే 9 కేసులు పెండింగ్‌లో ఉండగా.. ఆర్మూర్‌లో 3, నల్గొండలో 2, కామారెడ్డిలో ఒక కేసు పెండింగ్‌లో ఉన్నాయి. డీసీఏ అధికారుల నుంచి తప్పించుకు తిరుగుతున్న అతడిని.. ఏపీలోని ప్రొద్దుటూరు నుంచి ట్రాక్ చేస్తూ కాచిగూడలోని ఓ లాడ్జిలో ఉన్నాడని గుర్తించి అరెస్టు చేశారు.

## కేబీఆర్ పార్కు వద్ద స్మార్ట్ పార్కింగ్.. తీరనున్న ట్రాఫిక్ సమస్య



గ్రేటర్‌లో అత్యంత రద్దీగా ఉండే కేబీఆర్ (కాసు బ్రహ్మానంద రెడ్డి పార్కు) వద్ద ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని జీహెచ్ఎంసీ నిర్ణయించింది. వీఐపీ కారిడార్‌లో వాహనదారుల తాకిడితో పాటు పార్కుకు వచ్చే వాకర్ల వాహనాలతో కేబీఆర్ పార్కు చుట్టూ ట్రాఫిక్ సమస్య తలెత్తుతున్నది. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం సమయాల్లో ఈ సమస్య జఠిలంగా ఉన్నది. దీంతో పార్కింగ్ సమస్యకు చెక్ పెడుతూ కీలక నిర్ణయం తీసుకున్నారు. కేబీఆర్ పార్కు గేట్–1 వద్ద కడక్ చాయ్ సమీపంలో స్మార్ట్ మల్టీలెవల్ (మెకనైజ్డ్) కార్, మోటరు సైకిల్ పార్కింగ్ సదుపాయం కల్పించేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు ఆసక్తి గల ఏజెన్సీల నుంచి దరఖాస్తుల స్వీకరణకు టెండర్లను ఆహ్వానించారు. డిజైన్, బిల్ట్, ఫైనాన్స్, ఆపరేషన్, ట్రాన్స్‌ఫర్ (డీబీఎఫ్ఓటీ) మోడ్‌లో పైలట్ ప్రాజెక్టుగా పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ (పీపీపీ) విధానంలో ఏర్పాటు చేయనున్నారు. 405 చదరపు మీటర్లలో మల్టీలెవల్ కారు పార్కింగ్ నిర్మాణ పనులు చేపట్టనున్నారు. 72 కార్ల పార్కింగ్‌కు స్థలాన్ని కలిగి ఉంటుంది. ఉదయం 5 నుంచి రాత్రి 11 గంటల వరకు పనిచేసే విధంగా ఏర్పాటు చేయనున్నారు. టెండర్ ప్రక్రియలో భాగంగా నవనిర్మాణ్ అసోసియేట్స్, మేఘా ఫ్యాబ్రికేట్స్ రెండు ఏజెన్సీలు అర్హత సాధించాయి. రూ. 28.23 లక్షలు కోట్ చేసిన నవ నిర్మాణ్ అసోసియేట్స్‌కు ఈ నిర్మాణ బాధ్యతలు అప్పగించనున్నారు. ఈ క్రమంలోనే నేడు మేయర్ అధ్యక్షతన జరిగే స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఈ టెండర్ ప్రక్రియకు ఆమోదం తెలుపనున్నారు.


# అరబిక్ కాంతులు

ఇంటీరియర్ డిజైనింగ్ కొత్తపుంతలు తొక్కుతున్నది. రాజస్థానీ, ఎలిజబెత్ ఎరా, సంప్రదాయ.. ఇలా, అభిరుచిని బట్టి నచ్చిన గృహాలంకరణ పద్ధతిని ఎంచుకుంటున్నారు. తాజాగా, అరబ్ శైలి పట్ల చాలామంది ఆసక్తి చూపుతున్నారు. అందులోనూ దీపకాంతుల విషయంలో.. ఏరికోరి ఎంచుకుంటున్నారు. అరేబియన్ అలంకరణలో ఆర్భాటం ఉండదు. కానీ, తెలియని హుందాతనం తొంగిచూస్తుంది. కళాత్మకత కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. దీంతో ఇంటీరియర్ డిజైనర్లు దుబాయ్ నుంచి కూడా దిగుమతి చేసుకుంటున్నారు. సీలింగ్ ల్యాంప్‌లు, షాండిలియర్స్, టేబుల్ ల్యాంప్స్.. దేని అందం దానిదే. యాంటిక్ లాంతర్ల కోసమైతే ఎంతైనా వెచ్చించడానికి సిద్ధపడుతున్నారు.











## ఘనంగా రాజబహదూర్ వెంకట రామారెడ్డి 155వ జయంతి వేడుకలు

నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి

వార్త మిర్రర్ ఆగస్టు 22/2024 హైదరాబాద్ తొలి కొత్వాల్ రాజా బహదూర్ వెంకట్ రామారెడ్డి సేవలు చిరస్మరణీయమని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. తెలకపల్లి మండలకేంద్రంలో రాజా బహదూర్ వెంకట్ రామారెడ్డి 155వ జయంతి వేడుకల సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని రాయనిపేటలో రైతు కుటుంబంలో జన్మించి హైదరాబాద్ రాష్ట్రంలో, నిజాం ప్రభుత్వంలో కొత్వాల్ గా పనిచేసి ఎందరికో మార్గదర్శకుడిగా నిలిచాడని కొనియాడారు. కార్యక్రమంలో రెడ్డి సేవా సమితి జిల్లా దొడ్ల నారాయణరెడ్డి, నియోజకవర్గ అధ్యక్షుడు ధ్యాసని లింగారెడ్డి, మండల అధ్యక్షుడు రాజ మహేందర్ రెడ్డి, నేతలు ద్యాసాని రంగారెడ్డి, మురళీధర్ రెడ్డి, యాదవరెడ్డి, వనపట్ల శ్రీనివాస్ రెడ్డి, చెన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బీరం బుచ్చిరెడ్డి, ఊదరి భాస్కర్ రెడ్డి, ఇటిక్యాల శివారెడ్డి, ధ్యాసని సిద్దార్థ్ రెడ్డి, అడుపాల సతీష్ రెడ్డి, మంద చిన్నారెడ్డి, కొత్తపల్లి అరుణ్ రెడ్డి, చీమర్ల సందీప్ రెడ్డి, మల్లెపల్లి వెంకట్ రెడ్డి, కొత్తపల్లి తిరుపతి రెడ్డి, చిలుక రఘుమారెడ్డి, మంద చిన్నారెడ్డి, కడుకుంట్ల శ్రీధర్ రెడ్డి, మల్లెపల్లి వెంకట్ రెడ్డి, తుమ్మేటి రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వడ్డేపల్లి వారి వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన సగర సంఘం నాయకులు గొల్లూరి రాములు - సూధం శేఖర్ సాగర్-గొల్లూరి గణేష్ సాగర్

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 22

చర్లపల్లి చక్రిపురం క్రాస్ రోడ్ శ్రీకృష్ణ కన్వెన్షన్ హాల్లో హయత్ నగర్ ప్రముఖ రియల్ ఎస్టేట్ అధినేత వడ్డేపల్లి నరసింహ సాగర్–అరుణ గార్ల కుమారుడు వడ్డేపల్లి రవి సాగర్–దివ్య ల వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సగర సంఘం రాష్ట్ర నాయకులు, గొల్లూరి రాములు సాగర్, కన్స్ట్రక్షన్ బిల్డర్ సూదాం శేఖర్ సాగర్, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గోల్లూరి గణేష్ సాగర్, వివాహంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు, ఈ వివాహ మహోత్సవ కార్యక్రమంలో వడ్డేపల్లి వెంకటేష్ సాగర్, నేర్లకంటి పరమేశ్ సాగర్, సురపల్లి రవి, పున్న విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



## ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (ఐఎల్ పిఏ) ఆధ్వర్యంలో ఓబీసీ న్యాయవాదుల సమావేశం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగస్టు 22

జవహర్లాల్ నెహ్రూ ఫైన్ ఆర్ట్స్ కాలేజ్ ఆడిటోరియం,మాసబ్ ట్యాంక్ హైదరాబాద్ నందు ఈ నెల 25 వ తేదిన తెలంగాణ రాష్ట్ర స్థాయి బీసీ న్యాయవాదుల సదస్సును విజయవంతం చేయడానికి గాను తెలంగాణ స్టేట్ ఐఎల్ పిఏ అధ్యక్షులు పొన్నం దేవరాజు గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు దయ్య రాజారా%శీ%, ఐఎల్ పిఏ జగిత్యాల జిల్లా అధ్యక్షులు మగ్గిడి నర్సయ్య, ఐ ఎల్ పి ఏ జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పసియుద్దిన్, ఐఎల్ పిఏ జగిత్యాల జిల్లా జనరల్ సెక్రెటరీ కుంచాల రామకృష్ణ ఆధ్వర్యంలో జగిత్యాలలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ జగిత్యాల జిల్లా నుండి పెద్ద ఎత్తున బీసీ న్యాయవాదులు అందరూ తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర ఐఎల్ పిఏ నాయకులు డాంగే, లక్ష్మి, సుమలత, ఆంజనేయులు, నరహరి, కోరుట్ల బార్అసోసియేషన్ అధ్యక్షులు తన్నీరు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు తోట ఆంజనేయులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



## మళ్ళీ మొదలైన ఉజ్వల్ భారత్ పథకం ఉచితంగా గ్యాస్ సిలిండర్ కోసం. ఇలా అప్లై చేసుకోండి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 22మోదీ ప్రభుత్వం ఉజ్వల్ పథకాన్ని తిరిగి ప్రారంభించింది. ఈ పథకం రెండో ఫేజ్ కింద ఇప్పటికే 2.34కోట్లమంది గ్యాస్ కనెక్షన్లు తీసుకున్నారు. ఇందు కోసం దరఖాస్తు చేసుకునేవారు ఎస్సీ, ఎస్టీ, ఎంబీసీ వర్గాలకు చెందిన మహిళలై ఉండాలి.18సంవత్సరాల వయసు నిండటంతో పాటు మరో ఎల్పీజీ కనెక్షన్ ఉండకూడదు. ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంక్ అకౌంట్ నెంబరు తీసుకొని దగ్గరలోని ఎల్పీజీ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ను సంప్రదించొచ్చు.

# చేనేత కార్మికులకు ఉపాధి కల్పించి ఆత్మహత్యలు నివారించాలి

### గంజి మురళీధర్ రాష్ట్ర చేనేత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి.

నల్గొండ జిల్లా అర్తా మిర్రర్ ప్రతినిధి...వస్త్రాలు అమ్ముడుపోక చేనేత కార్మికులకు పని లేక అప్పుల పాలై జరుగుతున్న ఆత్మహత్యలను నివారించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ డిమాండ్ చేశారు గురువారం దొడ్డి కొమరయ్య భవన్లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ చండూర్ లో ఉపాధి కోల్పోయి అప్పుల పాలై ఆత్మహత్య చేసుకున్న పులిపాటి అంజయ్య కుటుంబానికి 10 లక్షల ఎక్స్గ్రేషియా ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాల వలన రాష్ట్రంలో చేనేత కార్మికులు నేసిన బట్టలకు మార్కెట్ లేక తద్వారా కార్మికులకు ఉపాధి కోల్పోయి అప్పుల పాలై కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సుమారు పదిమంది ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. ఆత్మహత్యల నివారణ కోసం చేనేత కార్మికులను ఆదుకోవడం కోసం పేరుకపోయిన వస్త్రాల నిలువలను కొనుగోలు చేయాలని చేనేత భీమా వయసుతో సంబంధం లేకుండా అందరికీ వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. చేనేత మిత్ర ,త్రిఫ్ట్ పండు, చేనేత బీమా గత ప్రభుత్వం ఆపివేసిందని దాన్ని కొనసాగించాలని కోరుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆరుసార్లు చేనేత జోలి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని కమీషనర్ శైలజ రామయ్యర్ వివిధ అధికారులను కలిసి వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని అధికారులు మంత్రులు చేనేత సంఘాలతో చర్చలు జరిపి నిధులు కేటాయించి గత పథకాలు కొనసాగిస్తామని హామీ ఇచ్చి అమలు చేయడం లేదని అన్నారు.



ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా చేనేత కార్మికుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి చేనేత కార్మికుల వృత్తి రక్షణ కార్మికుల సంక్షేమం ఉపాధి అవకాశాల పెంపు కోసం కృషి చేయాలని లేనియెడల తెలంగాణ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు విలేకరుల సమావేశంలో తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి దండెంపల్లి సత్త య్య, తెలంగాణ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కందగట్ల గణేష్, గంజి నాగరాజు, కర్నాటి శ్రీరంగం, చండూరు పట్టణ అధ్యక్షులు తిరందాస్ శ్రీను, పాల్గొన్నారు

# పవర్లూమ్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

### సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య.

నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి....పవర్ లూమ్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గురువారం నల్గొండ పట్టణంలోని పద్మనగర్ పద్మశాలి ఫంక్షన్ హాల్ లో తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం పద్మ నగర్ ఏరియా అధ్యక్షులు గంజి నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ జీవనోపాధి కోసం గత 30 సంవత్సరాల క్రితం నల్లగొండ పట్టణానికి వలస వచ్చి అద్దె ఇండ్లలో నివాసం ఉంటూ పవర్ లూమ్ కార్మికులు గా జీవనోపాధి పొందుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పవర్ లూమ్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి పిఎఫ్, ఈఎస్ఐ ,ప్రమాద బీమా, గుర్తింపు కార్డులు, 50 సంవత్సరాలు నిండిన కార్మికుల కు నెలకు 6000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు లేని కార్మికుల కోసం భూమి కొనుగోలు చేసి 120 గజాల స్థలం ఇస్తు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణానికి ఐదు లక్షల ఆర్థిక సహాయం చేనేత జౌళి శాఖ ద్వారా ప్రత్యేక కోటా నిర్ణయించి ఇవ్వాలని కోరారు. అర్హత కలిగిన కార్మికులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో



తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పెండెం రాములు, జిల్లా ప్రచార కార్యదర్శి పసునూరి యోగానందం, పద్మనగర్ ఏరియా కార్యదర్శి సూరపల్లి భద్రయ్య, ఇండస్ట్రియల్ ఏరియా కార్యదర్శి దేవులపల్లి గిరిబాబు ,కోశాధికారి నిమ్మనగోటి సైదులు, తదితరులు పాల్గొన్నారు



## తిరుమల (శ్రీవారి సేవ) నాదనీరాజనం కార్యక్రమంలో పాల్గొన్న శంకర్‌పల్లి ఆడపడుచులు

శంకర్‌పల్లి: ఆగస్టు 22: (వార్త మిర్రర్): తిరుమల తిరుపతి (శ్రీవారి సేవ) నాద నీరాజనం కార్యక్రమంలో గురువారం శంకర్‌పల్లి ఆడపడుచులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ రెండవ రోజు శ్రీవారి సేవలో పాల్గొనడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. పాల్గొన్న వారిలో అంజమ్మ, భాగ్యలక్ష్మి, కవిత, లలిత, లావణ్య, నళినీ దేవి, రాజేశ్వరి, శ్రీదేవి, స్వర్ణలత, శ్వేత, అనురాధ, ప్రేమలత, మీన, రాజశ్రీ ఉన్నారు.

## గాంధీ హాస్పిటల్ డిప్యూటీ సూపరింటెండెంట్ గా ప్రొ. సునీల్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 22 ...సికింద్రాబాద్ గాంధీ హాస్పిటల్ డిప్యూటీ సూపరింటెండెంట్ గా జనరల్ సర్జరీ విభాగం ప్రొఫెసర్ కె.సునీల్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు వైద్య శాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన గాంధీ మెడికల్ కాలే జీలో ఎంబీబీఎస్ పూర్తి చేశారు. ఉస్మానియా మెడికల్ కాలేజీ నుంచి 1993లో ఎంఎస్ పూర్తి చేశారు. అనంతరం నిజామాబాద్ లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేశారు. గాంధీఆస్పత్రి, భువనగిరి, నిజామాబాద్ ప్రభుత్వ ఆస్పత్రుల్లో వివిధ హోదాల్లో పనిచేసి ఉన్నతాధికారుల మన్ననలు పొందారు. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా నిజామాబాద్ నుంచి గాంధీ ఆస్పత్రికి వచ్చారు. తనకు అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహిస్తానని, నిరుపేద లకు మరింత మెరుగైన వైద్యసేవలు అందించేందుకు కృషి చేస్తానని సునీల్ కుమార్ తెలిపారు. గాంధీ డిప్యూటీ సూపరింటెం డెంట్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రొఫెసర్ వినయ్శేఖర్(జ నరల్ మెడిసిన్) ప్రొఫెసర్ శ్రీహరి (రేడియాలజీ)లు ఇతర ప్రాం తాలకు బదిలీపై వెళ్లడంలో వారి స్థానాల్లో సునీల్ కుమార్, ప్లాస్టిక్ సర్జరీ హెచ్చెడీ ప్రొఫెసర్ సుబోధ్ కుమార్ ను నియమిస్తూ వైద్య శాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.



## గౌరెక్క వెంకటేష్- సాయి నిఖిత వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర

నాగోల్ వార్త మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 22

తెలంగాణ రాష్ట్ర సగర సంఘము ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర గారి అన్నయ్య గౌరక్క చంద్రమౌళి ప్రమీల సగర గారి కుమారుడు గౌరక్క వెంకటేష్, సాయి నిఖిత వివాహ వేడుక హైదరాబాద్ నాగోల్ ఈవెంట్ కళ్యాణ వేదికలో ఘనంగా జరిగింది నూతన వధువు వరులను ఆశ్రీర్వదించిన తెలంగాణ రాష్ట్ర సగర సంఘము రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర ఉపాధ్యక్షులు పెద్దబుద్దుల సతీష్ సగర తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి సగర రాష్ట్ర కార్యనిర్వహణ సభ్యులు బంగారి ఆంజనేయులు సగర హన్మకొండ జిల్లా సగర సంఘము సభ్యులు బాబురావు సగర రాష్ట్ర సగర సంఘము మాజీ ఉపాధ్యక్షులు సరిత సగర గారు బంధువుల సగర పెద్దమనుషులు తదితరులు పాల్గొన్నారు



## అగ్రికల్చర్ డివిజన్ నూతన అసిస్టెంట్ డైరెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన దేవ సింగ్

మిర్యాలగూడ , ఆగస్టు:- 22 (వార్త మిర్రర్) మిర్యాలగూడ వ్యవసాయ శాఖ డివిజన్ నూతన అసిస్టెంట్ డైరెక్టర్ గా దేవ సింగ్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఎడిగా ఉన్న పొరెడ్డి నాగమణి మిర్యాలగూడ భూసార పరీక్షా కేంద్రానికి ఎడిఎగా బదిలీ అయ్యారు. భువనగిరి నుండి బదిలీపై దేవ్ సింగ్ సింగ్ మిర్యాలగూడ రెగ్యులర్ ఎడిఎగా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ డివిజన్లో ఉండి రైతులకు వారికి వచ్చే సమస్యలను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని కోరారు. నిత్యం రైతులకు సలహాలు సూచనలు అందేలా చర్యలు తీసుకుంటామని, ఎరువులు, విత్తనాలు కొనుగోలు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన రైతులను కోరారు. బాధ్యతలు చేపట్టిన ఎడిఎ దేవ్ సింగ్ ను మిర్యాలగూడ, మాడ్గులపల్లి మండలాల వ్యవసాయ అధికారులు డీ.సైదానాయక్, శివకుమార్, సీనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, జూనియర్ అసిస్టెంట్ ఖాజా శాలువాతో సన్మానించారు, స్వాగతం పలికారు.



## పరిసరాలను శుభ్రంగా ఉంచాలి

మందమర్రి ఆగస్ట్ 22: వార్త మిర్రర్ ప్రతినిధి

విషజ్వరాలు ప్రబలకుండా పాఠశాలలో పాఠశాల తరగతి గదులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్ సూచించారు. గురువారం ఆయన మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ (మోడల్) పాఠశాలను పర్యవేక్షించారు. ఈసందర్భంగా పాఠశాల తరగతి గదులు, పరిసరాలు శుభ్రంగా ఉన్నాయా, లేదా, అంశాన్ని పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి, వంట గది పరిశుభ్రతను తనిఖీ చూసి, సిబ్బందికి తగు సలహాలు సూచనలు అందజేశారు. అదేవిధంగా అనుబంధ వసతి గృహాన్ని సైతం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, వంటలు పరిశుభ్ర వాతావరణంలో చేయాలని సూచించారు. అదేవిధంగా మండలంలోని అందుగులపేట, బొక్కల గట్ట గ్రామపంచాయతీలలో నాటుదాం ఒక మొక్క అమ్మ పేరు మీద ఉన్న కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. బొక్కలు కుట్టడం నిర్వహించిన కార్యక్రమానికి రామకృష్ణాపూర్ ఎస్ఐ జి రాజశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై, మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ జయకృష్ణారెడ్డి, సిబ్బంది, సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, ఈజిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ర్యాగింగ్ కు పాల్పడిన ప్రోత్సహించిన చట్టప్రకారం నేరం

### ర్యాగింగ్ వ్యతిరేక ప్రచారంలో భాగంగా గోడపత్రికను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ డా. శబరిష్. పి ఐపిఎస్




ములుగు ఆగస్టు 22, వార్త మిర్రర్,గురువారంరోజు ములుగు జిల్లా ఎస్ పి డా. శబరిష్ ఐపిఎస్ ర్యాగింగ్ వ్యతిరేక ప్రచారంలో భాగంగా తన కార్యాలయంలో గోడపత్రికను ఆవిష్కరించారు .ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ:- పాఠశాలల్లో కళాశాలలో చదువుకునే పై తరగతి (సీనియర్ )విద్యార్థులు తమ క్రింది తరగతి (జూనియర్ ) విద్యార్థులను వేధించడం దుశించడం కొట్టడం అగౌరవపరచడం మానసికంగా, శారీరకంగా / లైంగికంగా వేదించడం అమర్యాదగా ప్రవర్తించడం నేరపూరీత ఉద్దేశం కలిగి ఉండడం, వారిని నిరోదించడం వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ప్రవర్తించడం,ఆర్థిక దోపిడి అనగా డబ్బులు లాక్కోవడం లేదా బలవంతంగా ఖర్చు పెట్టించడం వంటి చర్యలను ర్యాగింగ్ గా పరిగణించబడతాయని తెలియచేసారు.ర్యాగింగ్ కు పాల్పడే విద్యార్థి పై క్రింది చర్యలు తీసుకోబడతాయి పాఠశాల లేదా కళాశాలలో అడ్మిషన్ రద్దు చేయబడుతుందిపాఠశాల / కళాశాల నుండి సస్పెండ్ చేయబడును పోలీస్ విచారణకు గురి అవుతారు నిరూపణ అయితే ర్యాగింగ్ చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయి తద్వారా భవిష్యత్ ను తమ జీవన ప్రగతిని కోల్పోతారని కావున ఎవరు కూడా ర్యాగింగ్ పాల్పడవద్దని తోటి విద్యార్థులను గౌరవించి తమ తల్లిదండ్రుల ఆశయాలను కళలను సహకారం చేసి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎస్పీ తెలియజేశారు.పోలీస్ శాఖ ద్వారా ర్యాగింగ్ నిర్మూలించడానికి చేపట్టిన చర్యలుజిల్లా ఎస్పీ డా. శబరిష్. పి ఐపిఎస్ ఆదేశాలతో పాఠశాలలు మరియు కళాశాల వద్ద మఫ్టీలో పోలీస్ అధికారులచే నిఘా. ర్యాగింగ్ కు వ్యతిరేకంగా పాఠశాలలో మరియు కళాశాలలో పోలీస్ అధికారి ద్వారా అవగాహన కార్యక్రమాల నిర్వహణ.ర్యాగింగ్ వ్యతిరేక ప్రచారంలో విద్యార్థులు తల్లిదండ్రులు కళాశాల యాజమాన్యం ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అవ్వాలని ర్యాగింగ్ ని నిర్మూలించాలని ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడితే ములుగు పోలీసు వారికి 8712670120 అను నెంబర్ కి కాల్ చేసి సమాచారం అందించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఓ ఎస్ డి ములుగు మహేష్ బి గితే ఐపిఎస్, డీఎస్పీ ములుగు రవీందర్, ఆర్ ఐ అడ్మిన్ వెంకటనారాయణ పాల్గొన్నారు.

# మంగపేట మండలంలో రైతు రుణమాఫీ చేయలేని కాంగ్రెస్ పార్టీ పై రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిరసన కార్యక్రమం

### రుణమాఫీ కానీ రైతుల పక్షాన ధర్నా, నిరసన



బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకుల మంగపేట్, ఆగస్టు 22, వార్త మిర్రర్, ములుగు జిల్లా పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు , మరియు ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి పిలుపుమేరకు రైతులకు రెండు లక్షల పూర్తి రుణమాఫీ చేస్తానని చెప్పి సగం మంది రైతులకు కూడా రుణమాఫీ చేయలేని అసమర్ధ కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ మంగపేట మండల పార్టీ అధ్యక్షులు కుదుముల లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో తెలంగాణ రైతుల పక్షాన ఈరోజు ఉదయం 10 గంటలకు గంపోనిగూడెం గ్రోమోర్ దగ్గర నిరసన ధర్నా కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ములుగు జిల్లా మంగపేట మండలల్లో అన్నదాతలకు అండగా నిలిచిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు అని అన్నారు ఏటూరునాగారం - బూర్గంపాడు మెయిన్ రోడ్డుపై ధర్నా, రాస్తారోకోలతో నిరసన తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయాన 6 గ్యారంటీల హామీలను గుప్పించి ఏ ఒక్కటి సరిగా నెర వేర్చకుండా రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందని, రైతే రాజు అనే నినాదాన్ని మరిచిన కాంగ్రెస్ పార్టీ ఆ రైతుకు ఇచ్చిన 2 లక్షల రుణ మాఫీని అమలు చేయడంలో పలు దఫాల వాయిదాలు తీసుకుంటూ కూడా రైతుకు సరైన న్యాయం చేయలేక విఫలమైందని, కాంగ్రెస్ నిరంకుశ పాలనను వ్యతిరేకిస్తూ రైతులకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు ఉంటుందని ఇచ్చిన ప్రతీ హామీలను సక్రమంగా నెరవేర్చే వరకు ప్రజల పక్షాన నిలిచి ధర్నాలు, రాస్తారోకోల ద్వార తమ నిరసనలు తెలియ పరచుతామని బీఆర్ఎస్ పార్టీ నేతలు కాంగ్రెస్ పార్టిని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, %ూాజూ% చైర్మన్ తోట రమేష్, జిల్లా నాయకులు తాటి కృష్ణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాలికంత శంకర్, కూర్బన్,యడ్లపెల్లి నర్సింహారావు, కర్రీ శ్యాంబాబు, చిన్నబాబు, రాజేందర్, శ్రీనివాస్ చారి, కోరం సంతోష్, కొమరం రాంమూర్తి, వెంకట్ రెడ్డి,, చీకుర్తి సుధాకర్ తిరుపతి ,మల్లూర్ దేవస్థాన చైర్మన్ నూతిలకంటి ముకుందం,మహిళా మండల అధ్యక్షురాలు గోస్కుల లక్ష్మి, మైనారిటీ మండల అధ్యక్షులు, అఫ్జల్, వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్,గ్రామ కమిటీ అధ్యక్షులు నూనె లింగయ్య, రావుల రమణ, తుక్కని శ్రీనివాస్, ముసలయ్య, పుల్లారావు సాంబశివరావు, యాగ్గడి అర్జున్, గొల్లపెల్లి శ్రీను, బాలకృష్ణ, డైరెక్టర్ సిద్ధంశెట్టి లక్ష్మణ్ రావు, నర్సయ్య,మహిళలు పద్మ, పార్వతి,పార్టీ నాయకులు, అయూబ్, అన్వర్,రాజమల్ల సుకుమార్, నిమ్మగడ్డ ప్రవీణ్, బుట్టో, పిల్లలమర్రి వేణు, మాడి శోభన్ , గౌని రమేష్, కేక్కం జగదీష్, సుంకోజు ప్రశాంత్ , నాగరాజు, క్వాసర్, రాజయ్య, సత్యనారాయణ,కర్రీ శ్రీను, సురేందర్, యర్రంశెట్టి రామకృష్ణ ,కర్రీం, ఏకాంతం, నాగరాజు, మధుకర్ ,సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి, గ్రామ సోషల్ మీడియా, రాములు, ముగల రాము, పూజారి సతీష్, దేవ,సింగిల్ విండో చైర్మన్లు డైరెక్టర్లు, రైతు సమితి అధ్యక్షులు, తెలంగాణ ఉద్యమకారులు, అన్ని గ్రామాల%డ% అధ్యక్ష కార్యదర్శులు ,బిఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాలైన ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ, మహిళా, యువత, రైతు, సంఘాల నాయకులు,కార్యకర్తలు, రుణమాఫీ కానీ రైతులు అందరూ అధిక సంఖ్యలో పాలుగోన్నారు

# రైతులను మోసం చేయడం మానాలి ....రైతులందరికీ వందశాతం రుణమాఫీ చేసి చిత్తశుద్దిని నిలబెట్టుకోవాలి

### మిర్యాలగూడ నియోజకవర్గానికి ఒక లక్ష తీసుకురాని ఎమ్మెల్యే

### ఆర్డీఓ కార్యాలయం ముందు బిఆర్ఎస్ దర్నాలో మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు




మిర్యాలగూడ, ఆగస్టు 22:-( వార్త మిర్రర్) రాష్ట్రంలో కేవలం 40 శాతం రైతన్నలకు మాత్రమే రుణమాఫీ చేశారని, పూర్తి స్థాయిలో అందని రుణమాఫీ, అనేక ఆంక్షలు పెట్టి రైతన్నలను మోసం చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని, వెంటనే అందరికీ వ్యవసాయ రుణమాఫీ చేస్తామని ప్రకటన చేయాలంటూ గురువారం స్థానిక రెవిన్యూ డివిజన్ కార్యాలయం ముందు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి నల్లమోతు భాస్కర్ రావు మాట్లాడుతూ పూర్తి స్థాయిలో ఋణ మాఫీ జరిగే దాకా ప్రభుత్వంపై పోరాటం ఆగదన్నారు. నియోజకవర్గంలో పెండింగ్ ప్రాజెక్టులన్నీ సకాలములో పూర్తి చేయాలని కోరారుదర్నాకు ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహం గురించి అసభ్యకరంగా మాట్లాడిన తీరును ఎండగడుతూ తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేసి దర్నా నిర్వహించారు. రైతు రుణమాఫీపై మాట తప్పిన సీఎం రేవంత్ రెడ్డి రైతులను మోసం చేశారని, రైతులను మోసం చేయడం కాంగ్రెస్ కి కొత్తేమి కాదని భాస్కర్ రావు అన్నారు. రుణమాఫీ పై మాట తప్పినకాంగ్రెస్ ప్రభుత్వంపై రణం చేసేందుకు, అన్నదాతకు అండగా నిలిచేందుకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు ధర్నా నిర్వహించామన్నారు రైతులకు రుణమాఫీ చేస్తామని ప్రకటించిన సిఎం రేవంత్ సర్కార్ రైతులను ప్రజలు, ఆ దేవుళ్లను మోసం చేశారని, వందశాతం రుణమాఫీ చేస్తామని ప్రకటించిన రేవంత్ సర్కార్ ఇప్పటి వరకు కేవలం పావలా వంతు కూడా మాఫీ చేయలేదన్నారు. ఒకవైపు రుణమాఫీ చేయకపోగా రైతుభరోసా ఊసేత్తడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రూ.49,500 కోట్ల రుణాలుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం రూ.40వేల కోట్ల రుణమాఫీకి అంచనా వేసిందని, క్యాబినెట్‌లో రూ.31వేల కోట్ల రుణమాఫీ అని చెప్పి బడ్జెట్‌లో రూ.26వేల కోట్లు కేటాయించారన్నారు. అయితే ఇప్పటి వరకు రూ.17,933కోట్లు విడుదల చేసినట్లు చెప్తున్న ప్రభుత్వం రైతుల ఖాతాల్లో మాత్రం రూ.7,500కోట్లు మాత్రమే వేసిందన్నారు. అంతేకాకుండా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ రూ.31వేల కోట్ల రుణమాఫీ చేసినట్లు చెప్పి సాయంత్రం బ్యాంకర్స్ మీటింగ్‌లో మాత్రం రూ.7,500కోట్లు అని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఇలా పూటకో మాట చెప్తూ రైతులను మోసం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. రుణమాఫీని తప్పుదోవ పట్టించాలనే ఆలోచనతో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌ను అసభ్య పదజాలంలో దూషిస్తున్నారని, బీఆర్ఎస్ నేతలను దూషించడమే సీఎం రేవంత్‌రెడ్డి ఏజెండా అని ఆయన విమర్శించారు. అంతేకాకుండా రుణమాఫీ చేశాం ఇక మాజీ మంత్రి హరీశ్‌రావు రాజీనామా చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతుంటే మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు మాత్రం రుణమాఫీ చేస్తున్నం రైతులు ఆందోళన చెందవద్దని చెప్తున్నాడని, ఇందులో ఎవరి మాట నమ్మాలని ఆయన ప్రశ్నించారు. అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని, రైతులను రుణమాఫీ పేరుతో మోసం చేసినందుకు క్షమాపణలు చెప్పాలని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రైతు రుణమాఫీ, రైతుబంధు ద్వారా లక్షా రెండు వేల కోట్లు పారదర్శకంగా రైతుల ఖాతాల్లో జమచేస్తుందని గుర్తు చేశారు. రేషన్ కార్డు, ప్రభుత్వ ఉద్యోగం, ఇన్కమ్ టాక్స్, పాస్ బుక్కులో పేర్లు లేవంటూ కుంటూ సాకులు చెబుతూ, కొర్రీలు, కోతలు పెట్టి అన్నదాతలను నిండా ముంచింది రేవంత్ రెడ్డి ప్రభుత్వమన్నారు. బ్యాకుల చుట్టూ అధికారుల చుట్టూ రైతులు తిరగలేక అటు వ్యవసాయ పనులు చేసుకుంటూ ఆగమవుతున్నారని చెప్పారు. నియోజకవర్గంలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తెచ్చిన నిధులు తప్ప ఒక లక్ష రూపాయలు తెచ్చి ఉంటే నేను దేనికైనా సిద్ధమని సవాల్ విసిరారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయ పరిపాలన అధికారి ఎండి.సాథత్ కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, రైతు బంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, డిసిఎంఎస్ వైస్ ఛైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, ఉద్యమ నాయకులు అన్నబీమోజు నాగార్జునచారి, మాజీ ఏఎంసి ఛైర్మన్, వైస్ ఛైర్మన్లు ధనావత్ చిట్టిబాబు నాయక్, బైరం సంపత్, కుందూరు వీరకోటిరెడ్డి, సీనియర్ నాయకులు జొన్నలగడ్డ రంగారెడ్డి, మండలాల అధ్యక్షులు మట్టపల్లి సైదయ్య యాదవ్, నామిరెడ్డి కరుణాకర్రెడ్డి, పాలుట్ల బాబయ్య, రైతులు, కౌన్సిలర్లు, పార్టీ ప్రధాన కార్యదర్శులు, రైతు విభాగం నాయకులు, మాజీ ఎంపిపిలు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు, వార్డు అధ్యక్షులు, మహిళా నాయకులు, మాజీ ఏఎంసి డైరెక్టర్లు, విధ్యార్థి విభాగం నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# అద్దె వాహనాల టెండర్ డ్రా ను మల్లి నిర్వహించాలి




మందమర్రి ఆగస్ట్ 22: వార్త మిర్రర్ ప్రతినిధి

సింగరేణి ఏరియా యజమాన్యం బుధవారం నిర్వహించిన అద్దె వాహనాల టెండర్ డ్రా ను రద్దుచేసి, నిజమైన లబ్ధిదారుల సమక్షంలోనే మరల డ్రా ను తీయాలని సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి కామెర దుర్గరాజ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు మిట్టపల్లి శ్రీనివాస్ లు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని ఏఐటీయూసీ యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, భూ నిర్వాసితులు లేకుండానే బినామీలు, సింగరేణి అధికారులు డ్రా తీయడంతో అవకతవకలు జరిగాయని అనుమానాలకు తావిస్తున్నాయన్నారు. గతంలో అద్దె వాహనాలు ఉన్నవారికి మరల డ్రా పద్ధతిలో టెండర్లు వెళ్ళడం పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అనుమానం వ్యక్తం చేశారు. భూ నిర్వాసితులు లేకుండా బ్రోకర్ల సమావేశంలో డ్రా తీయడంలో ఆంతర్యం ఏమిటని సింగరేణి అధికారులను ప్రశ్నించారు. వాహనాలను బ్రోకర్లు పెట్టుకొని, నిజమైన లబ్ధిదారులు మోసం చేసి, నిజమైన లబ్ధిదారులకు ఎంతో కొంత నగదు ఇచ్చి, బ్రోకర్లే ఓనర్లుగా చెలామణి అవుతున్నారని ఆరోపించారు. సింగరేణి అధికారులు ఎలాంటి విచారణ చేయకపోవడం వలన నిజమైన భూ నిర్వాసితులకు నష్టం జరుగుతుందని తెలిపారు. ఈ వ్యవహారంపై సింగరేణి విజిలెన్స్ అధికారులతో విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. వెంటనే బుధవారం నిర్వహించిన అద్దె వాహనాల డ్రా ను రద్దు చేసి, నిజమైన లబ్ధిదారుల సమక్షంలో డ్రా తీయడంతో లబ్ధిదారులకు న్యాయం చేకూరుతుందని తెలిపారు. సింగరేణి అధికారులు ఇప్పటికైనా నిజమైన లబ్ధిదారులకు సమాచారం ఇచ్చి, వారి సమక్షంలో అద్దె వాహనాల డ్రా తీయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు జెట్టి మల్లయ్య, జక్కనబోయిన సమేందర్ లు పాల్గొన్నారు.




# ఏఐటియుసి పై హెచ్ఎంఎస్ దుష్ప్రచారం మానుకోవాలి

మందమర్రి ఆగస్ట్ 22: వార్త మిర్రర్ ప్రతినిధి

గోదావరిఖనిలో జరిగిన సంఘటనపై హెచ్ఎంఎస్ నాయకులు ఏఐటియుసి యూనియన్ పై దుష్ప్రచారం చేస్తున్నారని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) కేంద్ర కమిటీ నాయకుడు ఎండి అక్బర్ ఆలీ ఆరోపించారు. గురువారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గోదావరిఖనిలో జరిగిన మహిళలపై దాడి సంఘటనపై తమ యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి మడ్డీ ఎల్లా గౌడ్ ఇది వరకే వివరణ ఇచ్చి, బహిరంగ చర్చకు సిద్ధమని తెలిపినప్పటికీ, హెచ్ఎంఎస్ నేత రియాజ్ అహ్మద్ స్పందించలేదని తెలిపారు. ఆ సంఘటనలో పూర్తి నిజనిజాలు తెలుసుకోకుండా, కేవలం తమ ఉనికిని కాపాడుకోవడం కోసమే హెచ్ఎంఎస్ నాయకులు దుష్ప్రచారం చేస్తుందని ఆరోపించారు. గతంలో హెచ్ఎంఎస్ చేసిన అన్యాయాలు, అక్రమాలతోనే ఆ యూనియన్ తన ప్రభావాన్ని కోల్పోయిందని, ఇటీవల జరిగిన సింగరేణి ఎన్నికల్లో సింగరేణిలో ఎక్కడ హెచ్ఎంఎస్ ప్రభావం చూపలేదన్నారు. కేవలం తన ఉనికిని కాపాడడం కోసమే, దళిత మహిళపై దాడి అంటూ, ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. స్థానిక హెచ్ఎంఎస్ నాయకులు తమ నేత రియాజ్ అహ్మద్ ను తీసుకొని, ఆ సంఘటనపై గోదావరిఖనిలో బహిరంగ చర్చలో పాల్గొనాలని సూచించారు. ఏఐటీయూసీ ఎల్లప్పుడు కార్మిక వర్గ శ్రేయస్సుకు కృషి చేస్తుందని, మహిళా కార్మికుల పట్ల నిజమైన చిత్తశుద్ధి, నిబద్ధత ఏఐటియుసి మాత్రమే ఉందని స్పష్టం చేశారు. ఇప్పటికైనా హెచ్ఎంఎస్ నేతలు తమ వైఖరి మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, యూనియన్ నాయకులు కల్వల శ్రీనివాస్ లు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి

మందమర్రి ఆగస్ట్ 22: వార్త మిర్రర్ ప్రతినిధి

సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని పట్టణ ప్రభుత్వ వైద్యుడు డాక్టర్ రమేష్, పట్టణ మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు, మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్ లు తెలిపారు. గురువారం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య ఆరోగ్య శాఖ అధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పట్టణ మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు, మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్, ప్రత్యేక అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వర్షాల కారణంగా వచ్చే సీజనల్ వ్యాధులను అరికట్టడంతో పాటు, వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు. వర్షాల కారణంగా వచ్చే సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా, చికున్ గున్యా, విషజ్వరాలు, మెదడువాపు వంటి వాటిని అరికట్టేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మున్సిపల్ పట్టణాలు, గ్రామాలలో పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అభిజ్ఞ, సిహెచ్ఓ కె వెంకటేశ్వర్లు, ప్రత్యేక అధికారులు, ఎంపీఓ లు, ఏఎన్ఎం లు, హెల్త్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, స్టాఫ్ నర్సులు, ఆశా కార్యకర్తలు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలి.. బీఆర్ఎస్ నాయకులు గుండవేణి రాజేష్ గౌడ్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 22 ...ఎలాంటి ఆంక్షలు లేకుండా ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయాలని బీఆర్ఎస్ నగర సంయుక్త కార్యదర్శి గుండవేణి రాజేశ్ గౌడ్ (పెద్దన్న) ఆరోపించారు. ఈ మేరకు సికింద్రాబాద్ నియోజకవర్గ%శీ% తార్నాకలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పూర్తిస్థాయిలో రుణమాఫీ కాకపోవడంతో ఆశ పెట్టుకున్న ఎంతోమంది రైతన్నలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతన్నలందరికీ 100 శాతం రుణమాఫీ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఎక్కడ మాఫీ చేసిందో నిరూపించాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ చేసింది గోరంత అయి తే.. కొండంత చేసినట్లు చెప్పుకోవడం మోసపూరిత ధోరణికి నిలువెత్తు నిదర్శనమన్నారు. రుణమాఫీ కాలేదని ప్రశ్నిం చిన రైతులపై పోలీసులు దౌర్జన్యంగా వ్యవహరించడంతో పాటు అక్రమ కేసులు పెడుతున్నారన్నారని పేర్కొన్నారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో ఎక్కడ హింసకు తావులేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 10 నెల లు గడవకముందే అన్నం పెట్టే రైతులు రోడ్డెక్కి నిరసన తెలుపాల్సిన దుస్థితి తలె త్తిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేస్తామని చెప్పి అమలు చేయలేదన్నారు. ఒకవేళ రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే శ్వేతపత్రం విడుదల చేసి చిత్త శుద్ధి నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.



# నిజాయితీ చాటుకున్న యువకులు

మందమర్రి ఆగస్ట్ 22: వార్త మిర్రర్ ప్రతినిధి

ఫోటోగ్రాఫికి సంబంధించిన విలువైన వస్తువు కనిపించకపోవడంతో ఆ వస్తువును మందమర్రి ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అందించి, పట్టణంలోని యాపల్ ప్రాంతానికి చెందిన యువకులు నిజాయితీని చాటుకున్నారు. మంచిర్యాల కి చెందిన ఫోటోగ్రాఫర్ ఆశిష్ కు ఫోటోగ్రఫీకి సంబంధించిన 35 వేల రూపాయలు విలువగల జింబాల్ కనిపించకుండా పోయింది. మేడారం సమీపంలో జింబాల్ ను గమనించిన పట్టణంలోని యాపల్ ప్రాంతానికి చెందిన యువకులు బి తేజ, ఏ అరుణ్, ఎం రవికుమార్ లు జింబాల్ ను స్థానిక ఎస్వీఎస్ ఫోటో స్టూడియోలో మందమర్రి ఫోటో,వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పసుల వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి ఆడెపు అశోక్ కుమార్ లకు అందజేశారు. ఈసందర్భంగా అసోసియేషన్ సభ్యులు జింబాల్ ను సకాలంలో అందించి, సహకరించిన యువకులు తేజ, అరుణ్, రవికుమార్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అడ్డగోలు ఆంక్షలతో రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## -ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలి

## -కాంగ్రెస్ పై బిఆర్ఎస్ రణం



మందమర్రి ఆగస్ట్ 22: వార్త మిర్రర్ ప్రతినిధి

రాష్ట్రంలో అధికారుల ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, అడ్డగోలు ఆంక్షలతో రైతులను మోసం చేస్తుందని, ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, రైతులు డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు గురువారం జిల్లాలోని చెన్నూరు నియోజకవర్గ కేంద్రమైన చెన్నూరు పట్టణంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకుడు డాక్టర్ రాజా రమేష్, బిఆర్ఎస్ నాయకులు, రైతులు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రకటించిన రైతు రుణమాఫీ పెద్ద మోసమని, అది పూర్తి చేశామని చెప్పుకుంటున్న రెండు లక్షల రుణమాఫీ పూర్తిగా భోగస్ అని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో మాట ఇచ్చి చేసిన అతి పెద్ద మోసం రైతు రుణమాఫీ అని ఘాటుగా విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో రైతు రుణమాఫీ 40 వేల కోట్లు రుణమాఫీ చేస్తానని చెప్పిందని, ఎస్ఎల్బీసీ లో 49 వేల 500 కోట్లు అని చెప్పి, క్యాబినెట్ లో 31 వేల కోట్లు తెలిపి, బడ్జెట్లో 26 వేల కోట్లు అని చెప్పి, ప్రకటించింది మాత్రం 17,900 కోట్లు మాత్రమే అని తెలిపారు. కాగా ఇప్పటిదాకా రైతులకు చేరింది కేవలం 7500 కోట్లే అని, కానీ ముందు చెప్పిన రైతుల లెక్క 47 లక్షల అయితే ఇప్పటివరకు ప్రభుత్వం ప్రకటించినట్టుగా చేసిన రుణ మాఫీ 17934 కోట్లు కాగా లబ్ధి చేకూరింది కేవలం 22 లక్షల రైతులకు మాత్రమే అని వివరించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మొదటిసారి చేసిన లక్ష రూపాయల రుణమాఫీలోనే 35 లక్షల మంది రైతులకు, 17 కోట్ల రూపాయలు మాఫీ జరిగిందని గుర్తు చేశారు. అప్పుడు లక్ష వరకు రుణమాఫీ చేస్తేనే 17 వేల కోట్లు అయినప్పుడు, రెండు లక్షల మాఫీకి 18 కోట్లు మాత్రమేనని, దీంతోనే కాంగ్రెస్ చేసిన మోసం స్పష్టమవుతుందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రైతు రుణమాఫీ, రైతుబంధు ద్వారా లక్ష రెండు వేల కోట్లు నేరుగా రైతుల ఖాతాలో వేసిందని గుర్తు చేశారు. ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి, మూడు విడతల్లో రుణమాఫీ చేసి మమ అనిపించారని, దానికి సైతం అడ్డమైన షరతులు, ఆంక్షలు విధించారని ఘాటుగా విమర్శించారు. రేషన్ కార్డు, ప్రభుత్వ ఉద్యోగం, ఐటి, పాస్ బుక్ లో పేర్లు లేవంటూ, కుంటి సాకులతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తూ, కొర్రీలు, కోతలు పెట్టి, అన్నదాతల నిండా ముంచిందని ఆరోపించారు. అర్హులైన రైతుల్లో పావు శాతం మందికి సైతం రుణమాఫీ కాలేదని, 75 శాతం మందికి ఎగ్గొట్టి, అరాకొరగా చేసిన రుణమాఫీని గొప్పగా చెప్పుకోవడం కాంగ్రెస్ పార్టీ దిగజారుడుతరని నిదర్శనం అని విమర్శించారు. సవాలక్ష కొర్రీలు, దిక్కుమాలిన ఆంక్షలతో లక్షలాది మంది రైతులను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేశాడని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఆందోళన మొదలుపెట్టారని, బ్యాంకుల చుట్టూ, అధికారుల చుట్టూ తిరిగి తిరిగి రైతులు మొరపెట్టుకుంటున్నా, పట్టించుకునే నాథుడే లేడని ఆవేదన వ్యక్తం చేశారు. డెడ్ లైన్లు , అడ్డగోలు మాటలతో రుణమాఫీ ఎగ్గొట్టడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుంద న్నారు. ఎన్నికల్లో భాగంగా డిసెంబర్ 9న ఏకకాలం రెండు లక్షల రూపాయలు చేస్తామని చెప్పి, కేవలం 17934 కోట్ల రూపాయలతో 22 లక్షల 37, వేల 848 రైతులకు మాత్రమే రుణమాఫీ చేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. లక్షల మంది రైతులు ఆందోళనలో ఉంటే, కాంగ్రెస్ పార్టీ సంబరాలు చేసుకుంటుందని, రైతు భరోసాని ఎగ్గొట్టి, రైతు రుణమాఫీ పేరుట చేసిన కాంగ్రెస్ పార్టీ చేసిన డ్రామాలు విఫలమయ్యాయన్నారు. కాంగ్రెస్ చేతిలో దగాపడ్డ రైతులు తిరగబడ్డానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రుణమాఫీ మొత్తం అయిందంటూ ఒకవైపు ప్రగల్బాల్ పలుకుతుంటే, మరోవైపు మంత్రులు మాత్రం రుణమాఫీ ప్రక్రియ పూర్తి కాలేదంటూ, ఇంకా ఇంకా కొనసాగుతుందని చెబుతున్నారన్నారు. ఇటీవల వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రెండు లక్షల రుణం మాఫీ అయ్యిందని అని తెలుపగా, సాంకేతిక కారణాలతో పూర్తిస్థాయిలో రుణమాఫీ కాలేదని మరో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారని, ఇంకో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి 12 వేల కోట్ల రూపాయలు ఇంకా రైతుల ఖాతాలో వేయాల్సి ఉందని, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రైతు ఖాతాలో 7500 కోట్లు మాత్రమే జమ అయ్యాయని అంటూ ఒక్క మంత్రి ఒక్కోరకంగా మాట్లాడుతున్నారన్నారు. ప్రభుత్వం చెప్పిన లెక్కలోనే ఇంత తేడా ఉంటే, అసలు ఈ ప్రభుత్వానికి ఎంత రుణ మాఫీ అయిందో తెలుసా అని ప్రశ్నించారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా అందరికీ రెండు లక్షల రూపాయలు రుణమాఫీ అయ్యేదాకా పోరాటం ఆపేది లేదని, కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి రుణమాఫీ చేయిస్తామని తెలిపారు. అదే విధంగా తెలంగాణ సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాలని డిమాండ్ చేస్తూ చెన్నూరు పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. ధర్నా అనంతరం ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ చెన్నూరు మండల తహశీల్దార్ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# బీసీ డిక్లరేషన్ ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు చేసి స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

## తెలంగాణ రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 22

తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుల గణన ప్రారంభించి పూర్తి చేసి కాంగ్రెస్ పార్టీ బిసి డిక్లరేషన్ ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని ప్రధానమైన డిమాండ్ తో గురువారం లక్డికాపూల్ సెంట్రల్ కోర్టు హోటల్ లో జరిగిన అఖిలపక్ష రాజకీయ పార్టీల నాయకులు మరియు బిసి కుల సంఘాల నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగరవడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు వేముల వెంకటేష్ గారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మాజీ ఎంపీ విహెచ్ హనుమంతరావు గారు, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, మాజీ శాసనసభ స్పీకర్ మధుసూదనాచారి , మాజీ మంత్రివర్యులు వి శ్రీనివాస్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ , బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారపు గణేశా చారి , కన్వీనర్ బాలగోని బాలరాజ్ గౌడ్ , బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ కులకచర్ల శ్రీనివాస్ ముదిరాజు , బిసి సంక్షేమ సంఘం జాతీయ యువజన సంఘం అధ్యక్షులు కనకాల శ్యామ్ కురుమ , బీసీ విద్యార్థి విభాగం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్ , పూసల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోలా శ్రీనివాస్, వివిధ కుల సంఘాల రాష్ట్ర అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు మహిళా సంఘం యువజన సంఘాల నాయకులు హాజరయ్యారు.

# పట్టణంలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక పర్యటన



మందమర్రి ఆగస్ట్ 22: వార్త మిర్రర్ ప్రతినిధి

పట్టణ మున్సిపాలిటీ పరిధిలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ గురువారం ఆకస్మికంగా పర్యటించి, తనిఖీలు నిర్వహించారు. మున్సిపాలిటీ కార్యాలయానికి చేరుకున్న ఆయన ముందుగా మున్సిపాలిటీ కార్యాలయం సమావేశం నిర్వహించి, పలు అంశాలపై సిబ్బందికి తగు సలహాలు సూచనలు అందజేశారు. అనంతరం మున్సిపాలిటీ కార్యాలయంలోని ప్రజాపాలన సహాయ కేంద్రాన్ని పరిశీలించి, సిబ్బందికి తగు సలహాలు సూచనలు జారీ చేశారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని వార్డు నెంబర్లు 1,2 యాపల్, రామాలయం వీధులలో పారిశుద్ధ్య పనుల నిర్వహణను తనిఖీ చేశారు. అదేవిధంగా వార్డ్ నెంబర్ 18 గాంధీనగర్ ఏరియాలో, వార్డ్ నెంబర్ 14 మార్కెట్ ఏరియాలోని సింగరేణి జివిపి గార్బేజీ వల్నరెబుల్ పాయింట్లను తనిఖీ చేశారు. అదేవిధంగా వార్డు నెంబర్ 8 లోని మూడవ జోన్ పోచమ్మ గుడి సమీపంలోని గార్బేజి పాయింట్లను తనిఖీ చేసి, వెంటనే తొలగించాల్సిందిగా సింగరేణి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విష జ్వరాలు విజృంభిస్తున్నందున పారిశుద్ధ్య పనులపై నిర్లక్ష్యం వహించకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ కమిషనర్ నిలిగొండ వెంకటేశ్వర్లు, మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం సుమతి, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ ఏ అచ్యుత్, శానిటరీ ఇన్స్పెక్టర్ శ్యాంసుందర్, మేనేజర్ పి కృష్ణ ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్లు బి లక్ష్మీ రాజు, ఏ రాణి, బి శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ ఎంఏ సమీర్, జూనియర్ అసిస్టెంట్లు షేక్ జహీర్, విమలరాణి, ఎం రాజ్ కుమార్, పున్నమి చందర్, వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.




# మిర్యాలగూడ కేంద్రీయ

# విద్యాలయంలో వచ్చే ఏడాది నుండి పదకొండో తరగతి

## ఆర్డీఓ శ్రీనివాస్ రావు నామినేటెడ్ చైర్మన్ గా పాలకవర్గం తీర్మానం

మిర్యాలగూడ , ఆగస్టు 22:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం జప్తివీరప్పగూడెం గ్రామపంచాయతీ శివారులోని కేంద్రీయ విద్యాలయంలో వచ్చే విద్యా సంవత్సరం నుండి 11వ తరగతి ప్రారంభించాలని పాలకవర్గం నామినేటెడ్ చైర్మన్ మిర్యాలగూడ ఆర్డీఓ జి. శ్రీనివాస్ రావు అధ్యక్షతన విద్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో తీర్మానించారు. ఈ విద్యా సంవత్సరం చదువుతున్న పదో తరగతి విద్యార్థులు సిబిఎస్ఇ బోర్డు పరీక్ష రాస్తారని 11వ తరగతిలో చేరాల్సి ఉంటుందని, పాఠశాల విద్యార్థులు సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా 11 క్లాస్ ను ప్రారంభించాలని పాలకమండలి సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. అందుకు తగ్గట్టుగా పాఠశాలలో మౌలిక వసతులు కల్పించేందుకు నిధులను కేటాయించే విధంగా కేంద్రీయ విద్యాలయం చైర్మన్, జిల్లా కలెక్టర్ కు ,కేంద్ర ప్రభుత్వానికి నివేదించాలని నిర్ణయించారు. అదేవిధంగా విద్యాలయంలో ల్యాబ్ రోబోటిక్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వృద్ధి కోసం పాఠ్యాంశాలు బోధనకు ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. ప్రస్తుతం విద్యాలయంలో వంద శాతం ఫలితాలు సాధిస్తునారని, విద్యార్థులు 5,000 రూపాయలు నగదు బహుమతి సాధించారని ఆయన తెలిపారు. మరింత నాణ్యతతో కూడిన విద్యానందించేందుకు సదుపాయాలు కల్పించాలన్నారు. సమావేశంలో కె.నానిప్రసాద్, సభ్యులైన టీఎస్టీటీడబ్లుఆర్ఎస్ ప్రిన్సిపాల్ కె. అజయ్ కుమార్, బిసిఆర్డబ్లుఎస్ ప్రిన్సిపాల్ ఉమాదేవి, పేరెంట్స్ నుండి హింది పండిట్ సత్యనారాయణ, రిటైర్డ్ స్కూల్ అసిస్టెంట్, సాంస్కృతిక కళా కేంద్రం గౌరవ అధ్యక్షులు తడకమల్ల రామచంద్రరావు, జి. మహిత ఎస్జిటీ, డాక్టర్ బి. నాగేందర్, ఇడి ఎస్సి కార్పొరేషన్, రంగస్థల నటుడు పి.లక్ష్మీనారాయణ, జనరల్ మేనేజర్ బిఎస్ఎన్ఎల్ నల్లగొండ, ఆర్ అండ్ బి డిఇఇ పాల్గొన్నారు.

# బ్లూ కోల్ట్ పోలీసుల ఔదార్యం



మందమర్రి ఆగస్ట్ 22: వార్త మిర్రర్ ప్రతినిధి పట్టణంలో బ్లూ కోల్ట్ పోలీస్ సిబ్బంది ఫిట్స్ వచ్చిన వ్యక్తికి ప్రథమ చికిత్స అందించి, ఔదార్యం చాటారు. పట్టణంలో గురువారం యూనియన్ బ్యాంక్ సమీపంలో యువకుడికి ఫిట్స్ వచ్చి పడిపోవడంతో అటువైపుగా వెళ్తున్న బ్లూ కోల్ట్ పోలీస్ సిబ్బంది ఈదునూరి సురేందర్, సిహెచ్ వెంకటేశ్వర్లు యువకునికి ప్రథమ చికిత్స అందించి, ప్రాణాపాయం నుండి రక్షించారు. అనంతరం యువకున్ని ఆతని సంబంధీకులకు అప్పగించారు. ఈ సందర్భంగా బ్లూ కోల్ట్ పోలీస్ సిబ్బందిని పలువురు అభినందించారు.



# రెడ్డి విద్యార్థిని, విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 22

ఉమ్మడి కరీంనగర్ జిల్లా రెడ్డి సంఘము (ఆర్ బివిఆర్ సొసైటీ) ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధీ లోని ప్రతిభ గల రెడ్డి విద్యార్థిని, విద్యార్థులకు ప్రతి యేట ప్రతిభ పురస్కారాలను అందజేస్తారు. ఈ సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ ఎంపీసీ విభాగములో 982 మార్కుల తో ఉత్తమ ప్రతిభని కనబరచిన జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతీపుర్ గ్రామానికి చెందిన సోమ శ్రీలాస్య కు ప్రతిభ పురస్కారాలలో భాగంగా ప్రశంస పత్రము, 10 వేల నగదుని అందజేశారు.

# ఆగస్టు 21న జరిగే భారత్ బంద్‌కు

# రాహుల్ గాంధీ ఎందుకు మద్దతు ఇవ్వడం లేదు



వార్త మిర్రర్ నవాబు పేట్ ఆగస్టు 22:- ఎన్నికల సమయంలో రాజ్యాంగాన్ని చేతుల్లో పెట్టి రిజర్వేషన్లు కాపాడాలని వాదిస్తున్న రాహుల్ గాంధీ, సుప్రీంకోర్టు రిజర్వేషన్ల వర్గీకరణకు వ్యతిరేకంగా ఆగస్టు 21న జరిగే భారత్ బంద్‌కు ఎందుకు మద్దతు ఇవ్వడం లేదు? రాహుల్ గాంధీ కూడా బీజేపీ చేస్తున్న విధంగానే రాజకీయాలు చేస్తున్నారా? సుప్రీం కోర్ట్ రిజర్వేషన్ల వర్గీకరణ ఎస్సీ /ఎస్టీ కమ్యూనిటీని రాష్ట్రాల గా వర్గీకరిస్తే, నాట్ ఫౌండ్ సూటబుల్ ద్వారా రిజర్వేషన్లు క్రమంగా రద్దు చేయబడతాయని భయపడేలా చేసింది, బిజెపి రిజర్వేషన్‌ను వ్యతిరేకించినట్లే, కాంగ్రెస్ ఎప్పుడూ వ్యతిరేకిస్తోంది. రిజర్వేషన్. 1955లో కాకా కాలేల్కర్ నివేదిక అయినా, 1980లో మండల్ కమిషన్ నివేదిక అయినా, ఈ రెండు నివేదికలను కాంగ్రెస్ ఎన్నడూ అమలు చేయలేదు. సుప్రీంకోర్టు వర్గీకరణ నిర్ణయంపై కాంగ్రెస్ దళిత జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మరియు రాహుల్ గాంధీ నుండి ఇప్పటివరకు వర్గీకరణను వ్యతిరేకించమని లేదా మద్దతు ఇవ్వాలని సూచించే ప్రకటన వెలువడలేదు. అయితే, కర్ణాటక మరియు లితెలంగాణలిలోని రెండు కాంగ్రెస్ ప్రభుత్వాలు సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించాయి. అని భీం ఆర్మీ వికారాబాద్ జిల్లా యూత్ అధ్యక్షుడు కృష్ణ భీం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు



# చికిత్స పొందుతూ కాంగ్రెస్ కార్యకర్త మృతి

## పార్టీలో గుర్తింపు లేదంటూ పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం

## వైరలైన వీడియో ఆధారంగా కేసు నమోదు

మిర్యాలగూడ, ఆగస్టు:-22 (వార్త మిర్రర్) కాంగ్రెస్ పార్టీలో తగిన గుర్తింపు లేదంటూ గత శనివారం రాత్రి మిర్యాలగూడ పట్టణంలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన తేజావత్ భగవాన్(45) పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడిన వ్యక్తి హైదరాబాదులో గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. కాలనీలో ఆదివారం ముత్యాలమ్మ పండుగ జరుగుతున్న సందర్భంగా శనివారం రాత్రి ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తుండగా అందులో తన ఫోటో లేదని కాంగ్రెస్ కార్యకర్తలతో వాగ్వివాదానికి దిగారు. తీవ్ర మనస్థాపనకు గురైన భగవాన్ పెట్రోల్ పోసుకొని నిప్పు అంటించుకుని ఆత్మహత్యానికి పాల్పడ్డాడు. భగవన్ ఒక సెల్ఫీ వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. తీవ్ర గాయాల పాలైన భగవాన్ ను గాంధీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. చికిత్స పొందుతూ మృతి చెందడంతో బంధువులు ధర్నాను చేపట్టారు . సోషల్ మీడియా ఆధారంగా వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# సానిటేషన్ డీగా పదవి బాధ్యతలు స్వీకరించిన వెంకటేష్

# నగర డిప్యూటీ మేయర్ దంపతులను కలిసిన డిఇ వెంకటేష్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 22... సికింద్రాబాద్ సర్కిల్ తార్నాక డివిజన్ కు నూతనంగా శానిటేషన్ డి ఈ గా పదవి బాధ్యతలు చేపట్టిన వెంకటేష్ గురువారం గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, టీటీయుసి రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డి లను తార్నాక లోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ వారికి శుభాకాంక్షలు తెలుపుతూ వారి పని తీరుతో డివిజన్ లో మరింత శుభ్రంగా ఉండే విధనగా ఉండాలని అలాగే డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉండే విదంగా చూడాలని తెలిపారు.



# వర్షానికి రోడ్లపై పడిన చెట్లను

# తొలగింపజేసిన డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 22 ...తార్నాకలోని విది నెంబర్ 2, సండే మార్కెట్ కాలనీలో పెద్ద చెట్టు విరిగి పడడంతో పాటు, హై టెన్షన్ వైర్లు తెగిపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే సమాచారం అందుకున్న గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డి తో కలిసి వెంటనే స్పందించారు. డీఆర్ఎస్ టీమ్, హార్టికల్చర్, విద్యుత్, శానిటేషన్ అధికారులను అప్రమత్తం చేసి, ఘటనా స్థలానికి చేరుకుని సమస్యను పరిష్కరించారు. అలాగే, డివిజన్‌లోని ప్రతి కాలనీలో ప్రమాదకర స్థితిలో ఉన్న చెట్ల గుర్తించి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# కార్యకర్తలను కంటిరెప్పలా కాపాడుకుంటా

**– జిల్లా ప్రజలు నా సొంత బిడ్డలు**

**– ఎవరికి ఆపద వచ్చిన నా తలుపు తట్టండి**

**– పినపాకలో జరిగిన సన్మాన సభలో పోదేం వీరయ్య ఆత్మీయ పలకరింపులు**



పినపాక, ఆగస్టు 22, వార్త మిర్రర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలు ఏ ఆపద వచ్చిన ఏ క్షణంలోనైనా తన ఇంటి తలుపు తట్టాలని, జిల్లా ప్రజలు నా సొంత బిడ్డలని, తన జీవితం మొత్తం ప్రజాసేవకే అంకితం చేస్తానని.. తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, భద్రాద్రి జిల్లా డిసిసి అధ్యక్షులు పొదెం వీరయ్య అన్నారు. గురువారం పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడిశాల రామనాథం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పొదెం సన్మాన కార్యక్రమానికి, వీరన్న హాజరయ్యారు. తొలుత పినపాక సరిహద్దు దుగ్నేపల్లి నుండి కాంగ్రెస్ శ్రేణుల మధ్య ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి వీరయ్య నివాళులర్పించారు. తదనంతరం భారీ కాన్వాయ్ తో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి బయ్యారం క్రాస్ రోడ్ కు చేరుకుని, దివంగత నేత వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. అక్కడినుండి క్రాస్ రోడ్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి మేళ తాళాలు, బాన సంచాల మోతల నడుమ పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనా కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామనాథం అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథి పోదెం వీరయ్య మాట్లాడుతూ.. తనను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలు ఎంతో ఆదరించారని, ఈ జిల్లా ప్రజలతో తనకెంతో అవినాభావ సంబంధం ఉందని, ప్రజలు ఏ క్షణమైనా ఆపదలో ఉంటే తన ఇంటి తలుపులు తెరిచే ఉంటాయని అన్నారు. ఏ ఒక్కరికి కష్టం వచ్చినా తన సొంత బిడ్డలా కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే లక్ష్యంగా పెట్టుకొని, ప్రతి ఒక్కరం కష్టపడాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలు లేనిదే ఎమ్మెల్యేలు ఎంపీలు ప్రజాప్రతినిధులు ఎవరూ లేరని, ప్రతి ఒక ప్రజా ప్రతినిధి కార్యకర్తల సంక్షేమానికి పాటుపడాలని, ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులైన ప్రతి పేదవాడికి అదే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం రామనాథం, పోదెం వీరయ్యను శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అచ్యుతాపురం సెజ్ బాధితులకు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు పరామర్శ



విశాఖపట్నం వార్త మిర్రర్ విశాఖలోని మెడికవర్ ఆస్పత్రిలో క్షతగాత్రులను పరామర్శించిన సీఎం చంద్రబాబుఫార్మా ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్న సీఎం చంద్రబాబు.ధైర్యంగా ఉండాలని.. ప్రభుత్వం అన్ని చూసుకుంటుందని బాధితులకు సీఎం భరోసా.బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచన.ఫార్మా ప్రమాద మృతుల కుటుంబాలకు రూ. కోటి పరిహారం,తీవ్ర గాయాలైన వారికి రూ.50 లక్షలు, స్వల్ప గాయాలైన వారికి రూ.25 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన సీఎం చంద్రబాబ ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఏమన్నారంటే, నిన్న ఫార్మాసిటీలో జరిగింది ఒక దురదృష్టకరమైన సంఘటన. దీనిని చాలా తీవ్రంగా ఖండిస్తున్నా, బాధపడుతున్నా. ఈరోజు ఈ సంఘటన నాకు చాలా బాధేసింది. మనసును కూడా కలచివేసింది. ఈ ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటోంది. గడిచిన ప్రభుత్వం వ్యవస్థలను సర్వనాశనం చేశారు. అవన్నీ బాగుచేసే కార్యక్రమంలో ఇలాంటి సంఘటన జరగడం చాలా బాధేస్తోంది. ఈ సంఘటన వల్ల 17 మంది చనిపోయారు. 36 మంది గాయపడ్డారు. వీరిలో 10 మంది తీవ్రంగా గాయపడ్డారు. 26 మందికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని వైద్యుల నుంచి తెలుసుకున్నాను. ప్రమాదంలో గాయపడిన అందరినీ కలిసి వారితో మాట్లాడాను. వారితో ఒకటే చెప్పాను.. ధైర్యంగా ఉండాలని బాధితులకు భరోసా ఇచ్చాం.ఎన్నిరోజులైనా పర్వాలేదు ప్రభుత్వం అన్నీ చూసుకుంటుందని చెప్పాం. వీరిలో ఒకరికి 57 శాతం కాలిన,గాయాలయ్యాయి. అతనితో కూడా మాట్లాడాను చాలా ధైర్యంగా ఉన్నాడు. మరొకరికి 24 శాతం, ఇంకొకరికి 12 శాతం, మరొకరికి 10 శాతం కాలిన,గాయాలయ్యాయి. ఒకరు ప్రమాదం జరిగిన షాక్ లో ఉన్నారు. ఆయన కూడా ఇప్పుడిప్పుడే రికవరీఅవుతున్నారు. బాగానే ఉన్నారు. డాక్టర్లకు స్పష్టమైన ఆదేశాలిచ్చాం.. ఎట్టిపరిస్థితుల్లో వైద్యం విషయంలో రాజీపడొద్దని చెప్పాం. అన్నివిధాల మానిటరింగ్ చేస్తున్నాం. ఏదేమైనా ఇది చాలా దురదృష్టకరమైన సంఘటన. చనిపోయినవారికి ఒక్కొక్కరికి కోటి రూపాయలు ఇస్తున్నాం. అదేవిధంగా తీవ్రంగా గాయపడినవారికి రూ.50 లక్షలు, స్వల్పగాయాలైన వారికి రూ.25 లక్షలు ఇస్తున్నాం. ఏమాత్రం కూడా ఎవరికీ ఏ ఇబ్బంది లేకుండా అన్నివిధాల ఆదుకునే బాధ్యతను మేము తీసుకుంటాం. విశాఖపట్నం నాకు మనస్సుకు దగ్గరైన సిటీ. హుదూద్ సమయంలో మేం ఏవిధంగా చేశామో అందరూ చూశారు. ఇలాంటి సిటీ విషయంలో సేఫ్టీ మెజర్స్ అంతా ప్రక్షాళన చేయాలి. భవిష్యత్‌లో ఎలాంటి సంఘటన జరగకూడదని ఆలోచించే సమయంలో ఒక దురదృష్టకరమైన సంఘటన, బాధాకరమైన సంఘటన జరిగింది. దీన్ని ఇదే చివరిది కావాలని నేను కోరుకుంటున్నా. బాధితులను చూశాక, వారి ధైర్యం చూశాక వెంటనే కోలుకుంటారనే ఆశాభావం నాకు కలిగింది. మీడియా కూడా ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు ప్రజలకు, కుటుంబసభ్యులకు అండగా ఉన్నామనే ధైర్యం కలిగించాలి. మళ్లీ వారిని మామూలు వ్యక్తులుగా తయారు చేయాలి. మేనేజ్‌మెంట్‌లో ఏమైనా అవకతవకలు జరిగి ఉంటే వారిపై చర్యలు తీసుకుంటాం.

# రైతులందరికీ వందశాతం రుణమాఫీ చేసి చిత్తశుద్ధిని నిలబెట్టుకోవాలి

## సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి







వార్తా మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 22రాష్ట్రంలో కేవలం 40 శాతం రైతన్నలకు మాత్రమే రుణమాఫీ చేశారని, పూర్తి స్థాయిలో అందని రుణమాఫీ, అనేక ఆంక్షలు పెట్టి రైతన్నలను మోసం చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని, వెంటనే అందరికీ వ్యవసాయ రుణమాఫీ చేస్తామని ప్రకటన చేయాలంటూ గురువారం స్థానిక చౌటుప్పల్ మండలం కేంద్రంలోని రెవిన్యూ డివిజన్ కార్యాలయం ముందు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సింగల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ పూర్తి స్థాయిలో ఋణ మాఫీ జరిగే దాకా ప్రభుత్వంపై పోరాటం ఆగదన్నారు.దర్నాకు ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహం గురించి అసభ్యకరంగా మాట్లాడిన తీరును ఎండగడుతూ తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేసి దర్నా నిర్వహించారు.రైతు రుణమాఫీపై మాట తప్పిన సీఎం రేవంత్ రెడ్డి రైతులను మోసం చేశారని, రైతులను మోసం చేయడం కాంగ్రెస్ కి కొత్తేమి కాదని చింతల దామోదర్ రెడ్డి అన్నారు. రుణమాఫీ పై మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వంపై రణం చేసేందుకు, అన్నదాతకు అండగా నిలిచేందుకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు ధర్నా నిర్వహించామన్నారు.రైతులకు రుణమాఫీ చేస్తామని ప్రకటించిన సిఎం రేవంత్ సర్కార్ రైతులను ప్రజలు,ఆదేవుళ్లను మోసం చేశారని, వందశాతం రుణమాఫీ చేస్తామని ప్రకటించిన రేవంత్ రెడ్డి సర్కార్ ఇప్పటి వరకు కేవలం పావలా వంతు కూడా మాఫీ చేయలేదన్నారు. ఒకవైపు రుణమాఫీ చేయకపోగా రైతుభరోసా ఊసేత్తడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రూ.49,500 కోట్ల రుణాలుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం రూ.40వేల కోట్ల రుణమాఫీకి అంచనా వేసిందని, క్యాబినెట్‌లో రూ.31వేల కోట్ల రుణమాఫీ అని చెప్పి బడ్జెట్‌లో రూ.26వేల కోట్లు కేటాయించారన్నారు. అయితే ఇప్పటి వరకు రూ.17,933కోట్లు విడుదల చేసినట్లు చెప్తున్న ప్రభుత్వం రైతుల ఖాతాల్లో మాత్రం రూ.7,500కోట్లు మాత్రమే వేసిందన్నారు. అంతేకాకుండా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ రూ.31వేల కోట్ల రుణమాఫీ చేసినట్లు చెప్పి సాయంత్రం బ్యాంకర్స్ మీటింగ్‌లో మాత్రం రూ.7,500కోట్లు అని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఇలా పూటకో మాట చెప్తూ రైతులను మోసం చేస్తున్నారని చింతల దామోదర్ రెడ్డి ఎద్దేవా చేశారు. తనంతరం ఆర్డీవో వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు ఢిల్లీ మాధవరెడ్డి, మాజీ జెడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి, చిన్నం బాలరాజు, మున్సిపల్ అధ్యక్షుడు తూర్పునూరి నరసింహ గౌడ్,సుర్కంటి రాంరెడ్డి, తాడూరు పరమేష్, సుర్వి యాదయ్య, ఉ డుగు మల్లేష్,బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి, దుబ్బాక ఆకాష్ రెడ్డి,సుర్కంటి శంకర్ రెడ్డి, పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ పేరుతో రేవంత్ సర్కార్ మోసం

**రాష్ట్రంలో 40 శాతం మంది రైతన్నలకు కూడా అందని రుణమాఫీ**

**దేవరకొండ మాజీ ఎమ్మెల్యేరవీంద్ర కుమార్**




దేవరకొండ ఆగస్టు 22 వార్త మిర్రర్ రైతులకు వందశాతం రుణమాఫీ చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ సర్కార్ రైతులను ప్రజలు, ఆ దేవుళ్లను మోసం చేసిందని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలనే డిమాండ్‌తో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు గురువారం ఆర్డీవో కార్యాలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....వందశాతం రుణమాఫీ చేస్తామని ప్రకటించిన రేవంత్ సర్కార్ ఇప్పటి వరకు కేవలం పావలా వంతుకూడా మాఫీ చేయలేదన్నారు. ఒకవైపు రుణమాఫీ చేయకపోగా రైతుబంధు ఊసే ఎత్తడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రూ.49వేల500 కోట్ల రుణాలు ఉంటే, కాంగ్రెస్ ప్రభుత్వం రూ.40వేల కోట్ల రుణమాఫీకి అంచనా వేసిందని, క్యాబినెట్‌లో రూ.31వేల కోట్ల రుణమాఫీ అని చెప్పి బడ్జెట్‌లో రూ.26వేల కోట్లు కేటాయించారని అన్నారు. అయితే ఇప్పటి వరకు రూ.17 వేల933కోట్లు విడుదల చేసినట్లు చెప్తున్న ప్రభుత్వం రైతుల ఖాతాల్లో మాత్రం రూ.7వేల500కోట్లు మాత్రమే వేసిందన్నారు. అంతేకాకుండా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ రూ.31వేల కోట్ల రుణమాఫీ చేసినట్లు చెప్పి సాయంత్రం బ్యాంకర్స్ మీటింగ్‌లో మాత్రం రూ.7వేల500కోట్లు అని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.ఇలా పూటకో మాట చెప్తూ రైతులను మోసం చేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. రుణమాఫీని తప్పుతోవ పట్టించాలనే ఆలోచనతో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌ను అసభ్యపదజాలంలో దూషిస్తున్నారని, బీఆర్ఎస్ నేతలను దూషించడమే సీఎం రేవంత్‌రెడ్డి ఏజెండా అని ఆయన విమర్శించారు. అంతేకాకుండా రుణమాఫీ చేశాం మాజీ మంత్రి హరీష్‌రావు రాజీనామా చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతుంటే మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు మాత్రం రుణమాఫీ చేస్తున్నం రైతులు ఆందోళణ చెందవద్దని చెప్తున్నాడని, ఇందులో ఎవరి మాట నమ్మాలని ఆయన ప్రశ్నించారు.అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని, రైతులను రుణమాఫీ పేరుతో మోసం చేసినందుకు క్షమాపణలు చెప్పాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.నియోజకవర్గంలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలి అని ఆయన డిమాండ్ చేశారు.అనంతరం ఆర్డీఓ కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, పీఏసీఎస్ చైర్మన్లు పల్లా ప్రవీణ్ రెడ్డి,మాధవరం శ్రీనివాస్ రావు,మండల అధ్యక్షులు వెల్లుగురి వల్లపు రెడ్డి,రాజినేని వెంకటేశ్వర రావు,రమావత్ దస్రు,ముక్కమల్ల బాల్లయ్య, గాజుల ఆంజనేయులు,మాధవరం జనార్దన్ రావు,మునగాల అంజి రెడ్డి,అరేకంటి రాములు,బొడ్డుపల్లి కృష్ణ,రమావత్ తూలిసిరామ్,గెలమోని శ్రీను,రమావత్ రమేష్,వాడిత్య బాలు,తదితరులు ఉన్నారు.



## డాక్టర్ కందుల ఆధ్వర్యంలో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుక లు

విశాఖపట్నం వార్త మిర్రర్ విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన నాయకులు, 32వ కార్పొరేటర్ కందుల నాగరాజు కార్యాలయంలో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చేసి పార్టీ నాయకులు, అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూతెలుగు సినీ పరిశ్రమలో ఎవరి సహకారం లేకుండా స్వశక్తితో ఎదిగిన వ్యక్తి మెగాస్టార్ చిరంజీవి అని కొనియాడారు.తెలుగు సినీ పరిశ్రమలో ఆయన కొన్ని సంవత్సరాలుగా నంబర్ వన్ స్థాయిలో ఉన్నారని చెప్పారు.అటు నటుడిగానే కాక ఇటు సామాజిక సేవలో కూడా ఆయన ముందు ఉన్నారని కొనియాడారు.అందరివాడుగా స్వయంకృషితో అభిమానుల హృదయాలు దోచుకున్న మా అన్నయ్య రిక్షావోడు మా ఆపద్బాంధవుడు అందరి హృదయాలు దోచుకున్న ఖైదీ పవర్ స్టార్ సోదరుడు జగదేకవీరుడు అతిలోక సుందరి మా మెగాస్టార్ చిరంజీవికి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మంత్రి శాలివాహన్, కందుల కృష్ణ, చిన్ని అప్పారావు, నాగేందర్ రావు, ఆది బాబు, మద్ది రాజశేఖర్, దొడ్డి వరలక్ష్మి, శ్రీదేవి, కుమారి, కిషోర్, శ్రీను, రమేష్ పాడి, జనసేన యువ నాయకులు కేదార్నాథ్, బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.




## విజయపురి కాలనీలో ప్రమాదకరంగా ఉన్న చెట్లకుమ్మను తొలగింప చేయించిన బిజెపి నాయకులు వీరన్న

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 22 ...తార్నాక విజయపురి కాలనీ చెన్నారెడ్డి లైన్ రోడ్డులో చెట్టు ఒరిగిపోవడం జరిగింది.దీనితో స్పందించిన బిజెపి జిల్లా కార్యదర్శి మల్లి కంటి వీరన్న జిహెచ్ఎంసి అధికారులకు కంప్లైంట్ చేశారు. వెంటనే జిహెచ్ఎంసి అధికారులు శ్రీనివాస్ రెడ్డి, సూపర్వైజర్ సురేష్, ఎస్ఎఫ్ఏ బలరాం పర్యవేక్షించి ప్రమాదకరంగా ఉన్న చెట్టు కొమ్మలను తీసివేయడం జరిగింది.



## నూతన దంపతులకు రామన్న కల్యాణ కానుక

దేవరకొండ ఆగస్టు 22 వార్త మిర్రర్

దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గత 4 సంవత్సరాలుగా మాజీ ఎంపీటీసీ కొర్ర గౌతమి–రాంసింగ్ నాయక్ గ్రామంలో ఆడబిడ్డ వివాహ సమయంలో సొంతంగా 2016/–రూపాయలు అందిస్తున్నారు.నేడు బ్రిడ్జితాండలో జరిగిన ముడవత్ హరి –పద్మ ల కుమార్తె కావ్య వివాహానికి హాజరై కానుకను అందించారు. ఈకార్యక్రమంలో నాయకులు బాలాజీ. సేవ్య. రత్తి. గోపి. రమేష్ నాయక్. తదితరులు ఉన్నారు.



## రుణమాఫీ కానీ రైతులు గ్రీవెన్స్ లో నమోదు చేసుకోవాలి

## ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 22రుణమాఫీ కానీ రైతులు ఆందోళన చెందకుండా గ్రీవెన్స్ లో నమోదు చేసుకోవాలని గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి సూచించారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ రుణమాఫీ జరగని రైతులు ఆందోళన చెందడం సహజమని.. అయితే ఆధార్ మిస్ మ్యాచ్ లాంటి సాంకేతిక సమస్యలు సరి చేయగానే మాఫీ జరుగుతుందన్నారు. రేషన్ కార్డు కేవలం వివరాల కోసమే అని ప్రామాణికం కాదని రేషన్ కార్డు లేకున్నా అర్హులైన రైతులకు రుణమాఫీ జరుగుతుందని హామీ ఇచ్చారు. మరోవైపు రెండు లక్షల పైన రుణం తీసుకున్న రైతులకు కూడా మాఫీ జరుగుతుందని అయితే పైచిలుకు మొత్తాన్ని ముందుగా చెల్లించాలని సూచించారు. ఇప్పటికే 90% పైగా రైతులకు రుణమాఫీ జరిగిందని జిల్లాలో మొత్తం 69,673 మంది రైతులకు రూ.532 కోట్లు రుణ మాఫీ అమలు కాగా 3,500 మంది రైతులకు జరగాల్సి ఉందన్నారు. గత ప్రభుత్వం నాలుగు విడతల్లో లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తే కాంగ్రెస్ సర్కార్ ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిందని తెలిపారు. విపక్షాలు విమర్శలు మాని రైతులను గైడ్ చేయాలని హితవు పలికారు. ఇక బీజేపీ ఇప్పటివరకు ఎలాంటి రుణ మాఫీ చేయలేదని కేవలం అంబానీ అదాని కి ఏం చేయాలో అని మాత్రమే చూస్తారని చురకలు అంటించారు.

# గ్రామాలలో మౌలిక సదుపాయాల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### మండలాధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే బాలు నాయక్:

దేవరకొండ ఆగస్టు 22 వార్త మిర్రర్ దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కొండమల్లెపల్లి మరియు చందంపేట మండలాల పరిధిలో ఉన్న గ్రామలలో మౌలిక సదుపాయాలు గురించి అడిగి తెలుసుకొని వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. గ్రామాలలో తాగునీటి సమస్య తీవ్రత ఎక్కువగా ఉన్నందున గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాగునీరు అందించాలన్నారు.గ్రామాలలో మిషన్ భగీరథ వాటర్ ట్యాంకులు ద్వారా నీటి సరఫరా చేయాలని , గ్రామ పంచాయతీ వాటర్ ట్యాంకులు ద్వారా నీటిని అందించాలని అధికారులు గ్రామాలలో క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించి గ్రామాలలో ఉండే బోర్వెల్స్ హ్యాండ్ పంప్స్ పనితీరు పరిశీలించాలన్నారు. పనిచేయని బోర్వెల్స్ హ్యాండ్ పంప్స్ ను మరమ్మత్తు చేయాలన్నారు. కురుస్తోన్న భారీ వర్షాలు, తుపానుల కారణంగా దోమలు, అంటు వ్యాధులు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మండలం



లోని పలు పంచాయతీల్లో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టలని అన్నారు.గ్రామాలలో ప్రతి రోజు విధిగా పారిశుధ్య పనులు, ఫాగింగ్ చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలాల ఎంపిడిఓ లు , పంచాయతీ సెక్రటరీ లు పాల్గొన్నారు.

# షేక్ చేస్తున్న 'హైడ్రా'.. మీ ఆస్తులు సురక్షితంగా ఉన్నాయా? ఇలా తెలుసుకోండి

జీహెచ్ఎంసీతో పాటు హైదరాబాద్ శివార్లలో మునిసిపాలిటీలు, గ్రామాల్లో ఈ ఆపరేషన్ హైడ్రాను చేపట్టారు. ముఖ్యంగా ప్రభుత్వ భూములు, చెరువులు, పార్కులు, లే అవుట్లలో సామాజిక అవసరాల కోసం కేటాయించిన స్థలాలు, పరిశ్రమల శాఖకు చెందిన స్థలాల్లో ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతున్నారు. ఇప్పటికే ఉన్న నిర్మాణాలను బుల్డోజర్లతో కూల్చేస్తున్నారు.న్ణ=ూ జుటటవష్%: షేక్ చేస్తున్న 'హైడ్రా'.. మీ ఆస్తులు సురక్షితంగా ఉన్నాయా? ఇలా తెలుసుకోండి..హైదరాబాద్‌ని 'హైడ్రా' షేక్ చేస్తోంది. ఆక్రమణదారుల గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తోంది. నాళాలు, చెరువులను మింగేస్తూ చేసిన అక్రమ కట్టడాలను కూల్చేస్తూ దడ పుట్టిస్తోంది. అయితే చాలా మంది తమ ఆస్తులు ఎక్కడ కోల్పోతామన్న ఆందోళనలో ఉన్నారు. హైడ్రా చర్యలు తీసుకునే పరిధి ఏంటి? అని చాలా మంది వెతుకుతున్నారు. మన ఆస్తులు సేఫ్ గా ఉండాలంటే ఏం చేయాలని అని ఇంటర్ నెట్ లో సెర్చింగ్ చేస్తున్నారు? హైడ్రా ఎఫెక్ట్ తమ ఆస్తులపై ఉందా? అనుకొని ఏం చేయాలో తెలీక మదనపడుతున్నారు. అలాంటి వారి కోసమే ఈ కథనం ఇస్తున్నాం. చదవేయండి..హైడ్రా అంటే..తెలంగాణలో కొత్త ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ప్రభుత్వ భూముల పరిరక్షణే లక్ష్యంగా.. ఆక్రమణల తొలగింపే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ(హైడ్రా)ని తీసుకొచ్చారు. జీహెచ్ఎంసీతో పాటు హైదరాబాద్ శివార్లలో మునిసిపాలిటీలు, గ్రామాల్లో ఈ ఆపరేషన్ హైడ్రాను చేపట్టారు. ముఖ్యంగా ప్రభుత్వ భూములు, చెరువులు, పార్కులు, లే అవుట్లలో సామాజిక అవసరాల కోసం కేటాయించిన స్థలాలు, పరిశ్రమల శాఖకు చెందిన స్థలాల్లో ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతున్నారు. ఇప్పటికే ఉన్న నిర్మాణాలను బుల్డోజర్లతో కూల్చేస్తున్నారు. ఆక్రమణలకు గురైన చెరువులు, పార్కులు, ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుంటున్నారు.దడ పుట్టిస్తున్న హైడ్రా..ఆపరేషన్ హైడ్రా ప్రారంభమైన దగ్గర నుంచి ఆక్రమణదారుల గుండెల్లో దడ మొదలైంది. ఆయా ప్రాంతాల్లో నిర్మిస్తున్న అక్రమ కట్టడాలపై కొరఢా ఝుళిపిస్తుండటతో సర్వత్రా టెన్షన్ మొదలైంది. పలువురు రాజకీయ నాయకులకు సంబంధించిన కట్టడాలపై కూడా బుల్డోజర్లు వెళ్లడంతో సామాన్యుల్లోనూ ఆందోళన రేకెత్తింది. అన్ని పక్కాగా ఉంటే ఓకే కానీ. తెలిసో, తెలియకో ప్రభుత్వం భూముల్లో కట్టడాలు నిర్మిస్తే




మాత్రం ఇబ్బందులు తప్పవన్న సంకేతం అందిరికీ వెళ్లింది.'రియల్' దందాతో టెన్షన్..'రియల్' దందా హైదరాబాద్ శివార్లో జోరుగా సాగింది. కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఎక్కడ ఖాళీ స్థలం కనిపిస్తే అక్కడ బోర్డులు పెట్టేసి.. వెంచర్లు వేసేసి, నకిలీ పత్రాలతో విక్రయాలు చేసేసి సొమ్ము చేసుకున్నారు. అలాంటి చోట్ల స్థలాలు కొన్న పలువురు సామాన్యలు ఇప్పుడు ఆందోళన చెందుతున్నారు. తమ భూములు సురక్షితమైనా.. తమ పైనా హైడ్రా ఎఫెక్ట్ పడుతుందా? అని భయపడుతున్నారు.ఇలా చెక్ చేసుకోండి..మీరు కూడా ఇలానే టెన్షన్ పడుతుంటే.. ఇక ఆ టెన్షన్ ని పక్కన పెట్టండి. ఈ ఆస్తులు సురక్షితంగా ఉన్నాయా లేవా అనేది సులువుగా తెలుసుకోవచ్చు. అందుకోసం మీరు ఈ వెబ్ సైట్ ద్వారా తెలుసుకోవచ్చు. మీ ఆస్తులు ఎఫ్టీఎల్(ఫుల్ ట్యాంక్ లెవెల్) పరిధిలో ఉన్నాయా లేవా అనేది ఈ లింక్ క్లిక్ చేయడం ద్వారా తెలుసుకోవచ్చు. ఇక్కడ లేక్స్ అనే పేజీ ఓపెన్ అవుతుంది. జిల్లా, మండలం/సర్కిల్, గ్రామాన్ని సెలెక్ట్ చేసుకుంటే వాటి పరిధిలోని సరస్సులు, చెరువులకు సంబంధించిన వివరాలు కనిపిస్తాయి. దీంతో మన స్థలాలు ఎక్కడున్నాయనేది సులభంగా . తద్వారా మన ఆస్తులపై హైడ్రా ఎఫెక్ట్ పడుతుందా లేదా అనేది కూడా తెలుస్తుంది.




# సెప్టెంబర్‌లో సగం రోజులు బ్యాంకులు బంద్.. ఏయే రోజుల్లో అంటే

ప్రతి నెల బ్యాంకుల సెలవుల జాబితాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) విడుదల చేస్తుంటుంది. వినియోగదారులు ఈ సెలవులను గమనించి తమతమ బ్యాంకు పనులను చేసుకునేందుకు ప్లాన్ చేసుకోవడం మంచిది. లేకుంటే మీ సమయం వృధా కావడంతో పాటు ఆర్థికంగా నష్టపోయే అవకాశం ఉంది. ఆర్బీఐ క్యాలెండర్ ప్రకారం.. సెప్టెంబర్‌లో మొత్తం..ప్రతి నెల బ్యాంకుల సెలవుల జాబితాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) విడుదల చేస్తుంటుంది. వినియోగదారులు ఈ సెలవులను గమనించి తమతమ బ్యాంకు పనులను చేసుకునేందుకు ప్లాన్ చేసుకోవడం మంచిది. లేకుంటే మీ సమయం వృధా కావడంతో పాటు ఆర్థికంగా నష్టపోయే అవకాశం ఉంది. ఆర్బీఐ క్యాలెండర్ ప్రకారం.. సెప్టెంబర్‌లో మొత్తం 14 సెలవులు ఉండనున్నాయి. ఇందులో శని, ఆదివారాలు సెలవులు ఉన్నాయి. వినాయక చతుర్థి, ఈద్ మిలాద్ పండుగలు కూడా సెలవు జాబితాలో చేర్చారు. కేరళలో జరుపుకొనే ఓనం, తిరువణం పండుగలు ఉండనున్నాయి. బదులుగా నారాయణగురు జయంతి సందర్భంగా సెప్టెంబర్ 18, 21 తేదీలలో కేరళలో బ్యాంకులు మూసి ఉండనున్నాయి.సెప్టెంబరు 14 నుంచి 16 వరకు దేశవ్యాప్తంగా బ్యాంకులకు మూడు రోజుల సెలవులు ఉంటాయి. ఇందులో 16న ఈద్ మిలాద్ కూడా ఉంది. సెప్టెంబర్ 13 నుంచి 16 వరకు వరుసగా నాలుగు రోజుల పాటు రాజస్థాన్‌లో బ్యాంకులు మూతపడనున్నాయి. సిక్కింలో 14 నుంచి 17వ తేదీ వరకు నాలుగు రోజుల సెలవులు ఉన్నాయి.ఈద్ మిలాద్ కాకుండా శని, ఆదివారాలు మాత్రమే సెలవులు. కర్ణాటకలో మొత్తం ఎనిమిది సెలవులు ఉన్నాయి.



# దేశంలోని 540 నగరాల్లో టాటా ఛార్జింగ్ స్టేషన్లు.. ఈ కంపెనీలతో ఒప్పందం

టాటా మోటార్స్ తన ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ సదుపాయాలను మరింత మెరుగుపరచడానికి డెల్టా ఎలక్ట్రానిక్స్ ఇండియా, థండర్‌ప్లస్ సొల్యూషన్స్ అనే రెండు ప్రముఖ కంపెనీలతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాలను మరింత సౌకర్యవంతంగా, అందుబాటులోకి తీసుకురావడమే ప్రధాన లక్ష్యం పెట్టుకుంది టాటా. భారతదేశంలోని ప్రముఖ.. దేశంలోని 540 నగరాల్లో టాటా ఛార్జింగ్ స్టేషన్లు.. ఈ %టాటా మోటార్స్ తన ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ సదుపాయాలను మరింత మెరుగుపరచడానికి డెల్టా ఎలక్ట్రానిక్స్ ఇండియా, థండర్‌ప్లస్ సొల్యూషన్స్ అనే రెండు ప్రముఖ కంపెనీలతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాలను మరింత సౌకర్యవంతంగా, అందుబాటులోకి తీసుకురావడమే ప్రధాన లక్ష్యం పెట్టుకుంది టాటా. భారతదేశంలోని ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీలలో ఒకటైన టాటా మోటార్స్ ఎలక్ట్రిక్ వాహనాల రంగంలో కూడా వేగంగా అభివృద్ధి చెందుతోంది. సంస్థ ఈ భాగస్వామ్యంలో 540 కొత్త ఫాస్ట్ ఛార్జింగ్ స్టేషన్లు స్థానించింది.

## నిమిషాల్లో రూ. 1లక్ష విత్ డ్రా.. పీఎఫ్ ఖాతాదారులు చేయాల్సిందిదే




సాధారణంగా దీనిలో మొత్తాన్ని పదవీవిరమణ తర్వాత తీసుకోవాల్సి ఉంటుంది. అయితే కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో ఎంప్లాయి కంట్రిబ్యూషన్ నుంచి కొంత మొత్తాన్ని తీసుకునే వీలుంటుంది. వైద్య చికిత్స, వివాహాలు, విద్య, గృహ రుణాలు, గృహ నిర్మాణ ఖర్చులు వంటి నిర్దిష్ట ఆర్థిక అవసరాలకు దీని నుంచి నగదును ముందస్తుగా ఉపసంహరించుకునే వీలుంటుంది.ప్రావిడెంట్ ఫండ్(పీఎఫ్) ఖాతా ప్రతి ఉద్యోగికి ఉంటుంది. ఇది పదవీవిరమణ తర్వాత జీవితానికి ఉపయోగపడేలా రూపొందించిన స్కీమ్. దీనిని కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఎంప్లాయి ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్(ఈపీఎఫ్ఓ) నిర్వహిస్తుంది. ప్రతి నెలా ఉద్యోగి నుంచి అలాగే తను పనిచేసే కంపెనీ నుంచి కొంత భాగం దానిలో జమవుతుంది. సాధారణంగా దీనిలో మొత్తాన్ని పదవీవిరమణ తర్వాత తీసుకోవాల్సి ఉంటుంది. అయితే కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో ఎంప్లాయి కంట్రిబ్యూషన్ నుంచి కొంత మొత్తాన్ని తీసుకునే వీలుంటుంది. వైద్య చికిత్స, వివాహాలు, విద్య, గృహ రుణాలు,




# పర్యాటకులకు శుభవార్త.. ఈ దేశం భారత్ సహా 35 దేశాలకు వీసా రహిత యాక్సెస్

ఒక దేశం నుంచి మరో దేశానికి వెళ్లాలంటే వీసా తప్పనిసరి కావాల్సిందే. అయితే ఇటీవల కాలం నుంచి కొన్ని దేశాలు ఎలాంటి వీసా లేకుండా అనుమతి ఇస్తున్నాయి. భారత్‌తో పాటు ఇతర దేశాలకు కొన్ని దేశాలు వీసా రహిత సదుపాయాన్ని కల్పిస్తున్నాయి. భారతీయ పాస్‌పోర్ట్ హోల్డర్‌లకు పొరుగు దేశం శ్రీలంక శుభవార్త అందించింది. పొరుగు దేశం భారతదేశంతో సహా..ఒక దేశం నుంచి మరో దేశానికి వెళ్లాలంటే వీసా తప్పనిసరి కావాల్సిందే. అయితే ఇటీవల కాలం నుంచి కొన్ని దేశాలు ఎలాంటి వీసా లేకుండా అనుమతి ఇస్తున్నాయి. భారత్‌తో పాటు ఇతర దేశాలకు కొన్ని దేశాలు వీసా రహిత సదుపాయాన్ని కల్పిస్తున్నాయి. భారతీయ పాస్‌పోర్ట్ హోల్డర్‌లకు పొరుగు దేశం శ్రీలంక శుభవార్త అందించింది. పొరుగు దేశం భారతదేశంతో సహా అనేక దేశాల నివాసితులకు వీసా రహిత ప్రాప్యతను ప్రకటించింది. ప్రకటన ప్రకారం, భారతీయ ప్రయాణికులు త్వరలో శ్రీలంకకు వీసా రహిత సదుపాయం పొందవచ్చు.35 దేశాలు 6 నెలల పాటు ప్రయోజనంవార్తా సంస్థ పీటీఐ నివేదిక ప్రకారం, శ్రీలంక 35 దేశాలకు వీసా-రహిత యాక్సెస్ సౌకర్యాన్ని ప్రకటించింది. వాటిలో భారతదేశం, అమెరికా, బ్రిటన్ వంటి దేశాలు ఉన్నాయి. అక్టోబరు 1 నుంచి ఈ మార్పు అమల్లోకి రానుంది. 6 నెలల పాటు దీన్ని అమలు చేస్తున్నారు. ఈ మార్పును శ్రీలంక ప్రభుత్వ క్యాబినెట్ ఆమోదించింది.భారత్‌తో పాటు ఈ దేశాల నుంచి వచ్చే ప్రయాణికులు ప్రయోజనంశ్రీలంక పర్యాటక మంత్రి హరీన్ ఫెర్నాండోను ఉటంకిస్తూ నివేదిక పేర్కొంది. అక్టోబర్ 1 నుండి 35 దేశాల నుండి వచ్చే ప్రయాణికులకు శ్రీలంకకు వెళ్లడానికి వీసా అవసరం లేదు. ఈ పాలసీ ఆరు నెలలపాటు ఉంటుంది. చైనా, జర్మనీ, నెదర్లాండ్స్, బెల్జియం, స్పెయిన్, ఆస్ట్రేలియా, డెన్మార్క్, పోలాండ్, కజకిస్తాన్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, నేపాల్, ఇండోనేషియా, రష్యా, థాయిలాండ్‌తోపాటు భారతదేశం, అమెరికా, బ్రిటన్‌లు ఈ సదుపాయాన్ని పొందబోతున్నాయి.ఈ దేశాల పాస్‌పోర్ట్ హోల్డర్‌లకు కూడా సౌకర్యం..మలేషియా, జపాన్, ఫ్రాన్స్, కెనడా, చెక్ రిపబ్లిక్, ఇటలీ, స్విట్జర్లాండ్, ఆస్ట్రియా, ఇజ్రాయెల్, బెలారస్, ఇరాన్, స్వీడన్, దక్షిణ కొరియా, ఖతార్, ఒమన్, బహ్రెయిన్, న్యూజిలాండ్ వంటి దేశాల పాస్‌పోర్ట్ హోల్డర్లు కూడా వీసా రహిత యాక్సెస్‌ను పొందబోతున్నారు.భారతీయులు వీసా ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదుశ్రీలంక ఆర్థిక వ్యవస్థకు పర్యాటకం చాలా ముఖ్యమైనది. ప్రతి సంవత్సరం వివిధ దేశాల నుంచి లక్షలాది మంది పర్యాటకులు శ్రీలంకను సందర్శించేందుకు వస్తుంటారు. కొద్ది రోజుల క్రితమే శ్రీలంకలో వీసా ఆన్ అరైవల్ ఫీజును పెంచి వివాదం సృష్టించారు. శ్రీలంకలో వీసా ఆన్ అరైవల్ సౌకర్యాన్ని ఒక విదేశీ కంపెనీ నిర్వహిస్తోంది. భారతదేశం, చైనా, జపాన్, రష్యా, మలేషియా, థాయ్‌లాండ్, ఇండోనేషియా నుండి ప్రజలు ఎటువంటి రుసుము లేకుండా శ్రీలంకలో పర్యాటక వీసాలు పొందుతారు.

# పోలేపల్లి రాంనగర్ లో గుర్తుతెలియని వ్యక్తి మృతి



చింతపల్లి ఆగస్టు 22 వార్త మిర్రర్::చింతపల్లి మండలం పోలేపల్లి రాంనగర్ గ్రామ శివారులో స్థానిక బస్ షెల్టర్లు గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. చింతపల్లి మండల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చింతపల్లి ప్రధాన రహదారిపై గత కొంతకాలంగా స్థానిక బస్సు షెల్టర్లు సుమారు 65 నుంచి 70 సంవత్సరాల వయసు గల వ్యక్తి గత కొంతకాలంగా చుట్టుపక్కల ప్రాంతాలలో భిక్షాటన చేస్తూ బస్సు షెల్టర్లు ఆశ్రయం పొందుతున్నాడని గత రెండు రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. పోలేపల్లి రాంనగర్ గ్రామపంచాయతీ కార్యదర్శి గుర్రం ప్రదీప్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు చింతపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని పోలీసు వారు తెలియజేశారు. మరణించిన వ్యక్తి వద్ద ఎటువంటి ఆధారాలు లభించకపోవడంతో పోలీసు వారు మరణించిన వ్యక్తి ఎవరికైనా తెలిసిన యెడల చింతపల్లి పోలీసులను సంప్రదించాల్సింది గా ఎస్సై బి యాదయ్య తెలిపారు. తెలిసినవారు 871 267 02 30, 8712670156 ఈ నెంబర్లకు సంప్రదించాలని చింతపల్లి పోలీసులు తెలిపారు.



# డీకే మోటార్స్ కార్ సర్వీసింగ్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ ఆగస్టు 22 వార్త మిర్రర్ :దేవరకొండపట్టణంలోని హైదరాబాద్ రోడ్డు కుంకుడు చెట్టు వద్ద ఏర్పాటు చేసిన డీకే మోటార్స్ కార్ సర్వీసింగ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, డీకే మోటార్ కార్ సర్వీసింగ్ ను ప్రారంభించి, షాప్ యాజమానికి శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య, మాజీ ఎంపీటీసీ లు లక్ష్మణ్, హేమ్ల నాయక్, సాగర్,బాబు, బదర్ సింగ్,చందంపేట మండల యువజన విభాగ అధ్యక్షులు సాయిరాం రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.




# మార్కెట్లో ఉత్తమ వాషింగ్ మెషీన్లు ఇవే.. 50శాతం డిస్కౌంట్.. త్వరపడండి

తీసుకుంటే టాప్ బ్రాండ్ వాషింగ్ మెషీనే తీసుకోవాలని అనుకుంటున్నారా? వాటి ధరలు ఎక్కువగా ఉన్నాయని ఆలోచించి కొనకుండా ఆగిపోతున్నారా? అయితే ఇక మీరు ఆగాల్సిన పనిలేదు. టాప్ బ్రాండ్ల నుంచి వచ్చే వాషింగ్ మెషీన్లపై అదిరే ఆఫర్లను ప్రముఖ ఈ-కామర్స్ ప్లాట్ ఫాం అమెజాన్ అందిస్తోంది. అమెజాన్ సేల్ 2024లో 50శాతం వరకూ డిస్కౌంట్లను టాప్ బ్రాండ్ వాషింగ్ మెషీన్లను కొనుగోలు చేసుకునే అవకాశం ఉంది. మరి ఇంకెందుకు ఆలస్యం అమెజాన్ ఆఫర్లో అందుబాటులో ఉన్న బెస్ట్ వాషింగ్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం..వోల్టాస్ బెకో 7కే ఫుల్లీ ఆటోమేటిక్ వాషింగ్ మెషీన్.. ఇది అధిక నాణ్యత కలిగిన వాషింగ్ మెషీన్. అమెజాన్లో దీనిపై ఏకంగా 50శాతం డిస్కౌంట్ మీరు పొందుతారు. ఈ ఏడు కిలోల వాషింగ్ మెషీన్ ఒక చిన్న కుటుంబానికి సరిపోతుంది. దీని ధర ప్రస్తుతం ఆఫర్ లేకుండా రూ. 27,990గ ఉంది. అదే సమయంలో 50శాతం అమెజాన్ ఆఫర్ తో అయితే రూ, 13,890గా ఉంది. యాక్సెస్, వన్ కార్డ్, హెచ్‌డీఎఫ్‌సీ క్రెడిట్ కార్డ్ నుంచి కొనుగోలు చేస్తే రూ. 250 వరకు తక్షణ తగ్గింపును పొందుతారు.వోల్టాస్ బెకో 7కే ఫుల్లీ ఆటోమేటిక్ వాషింగ్ మెషీన్.. ఇది అధిక నాణ్యత కలిగిన వాషింగ్ మెషీన్. అమెజాన్లో దీనిపై ఏకంగా 50శాతం డిస్కౌంట్ మీరు పొందుతారు. ఈ ఏడు కిలోల వాషింగ్ మెషీన్ ఒక చిన్న కుటుంబానికి సరిపోతుంది. దీని ధర ప్రస్తుతం ఆఫర్ లేకుండా రూ. 27,990గ ఉంది. అదే సమయంలో 50శాతం అమెజాన్ ఆఫర్ తో అయితే రూ, 13,890గా ఉంది. యాక్సెస్, వన్ కార్డ్, హెచ్‌డీఎఫ్‌సీ క్రెడిట్ కార్డ్ నుంచి కొనుగోలు చేస్తే రూ. 250 వరకు తక్షణ తగ్గింపును పొందుతారు.హయర్ 8కేజీ ఫుల్లీ ఆటోమేటిక్ వాషింగ్ మెషీన్.. దీనిలో అధునాతన ఫీచర్లు ఉన్నాయి. అమెజాన్లో ఇది 40శాతం తగ్గింపుతో వస్తుంది. క్రెడిట్ కార్డుతో కొనుగోలు చేస్తే రూ. 2,000 ఆదా అవుతుంది. దీనిలో 15 వాషింగ్ ఆప్షన్లు ఉన్నాయి. దీని ధర రూ. 32,190గా ఉంది.హయర్ 8కేజీ ఫుల్లీ ఆటోమేటిక్ వాషింగ్ మెషీన్.. దీనిలో అధునాతన ఫీచర్లు ఉన్నాయి. అమెజాన్లో ఇది 40శాతం తగ్గింపుతో వస్తుంది. క్రెడిట్ కార్డుతో కొనుగోలు చేస్తే రూ. 2,000 ఆదా అవుతుంది. దీనిలో 15 వాషింగ్ ఆప్షన్లు ఉన్నాయి. దీని ధర రూ. 32,190గా ఉంది.శామ్సంగ్ 9కేజీ బెస్ట్ వాషింగ్ మెషీన్.. ఈ టాప్ బ్రాండ్ వాషింగ్ మెషీన్ పై 27శాతం తగ్గింపు లభిస్తోంది. రూ. 54, 990గా ఉండే దీనిని మీరు రూ. 39,990కి కొనుగోలు చేయొచ్చు. ఇది కాక యాక్సెస్, హెచ్‌డీఎఫ్‌సీ, బ్యాంక్ ఆఫ్ బరోడా వంటి బ్యాంకులపై రూ. 2,000 వరకు తగ్గింపును పొందుతారు.శామ్సంగ్ 9కేజీ బెస్ట్ వాషింగ్ మెషీన్.. ఈ టాప్ బ్రాండ్ వాషింగ్ మెషీన్ పై 27శాతం తగ్గింపు లభిస్తోంది. రూ. 54, 990గా ఉండే దీనిని మీరు రూ. 39,990కి కొనుగోలు చేయొచ్చు. ఇది కాక యాక్సెస్, హెచ్‌డీఎఫ్‌సీ, బ్యాంక్ ఆఫ్ బరోడా వంటి బ్యాంకులపై రూ. 2,000 వరకు తగ్గింపును పొందుతారు.వర్ల్ పూల్ 7కేజీ ఇన్వర్టర్ ఆటోమేటిక్ వాషర్ మెషీన్.. ఇది కాస్త పెద్ద కుటుంబాలకు కూడా సరిపోతుంది. దీనిపై 23శాతం తగ్గింపును అందిస్తుంది. రూ. 35,250 విలువైన ఈ వాషింగ్ మెషీన్ ను కేవలం రూ. 26,990కి కొనుగోలు చేయొచ్చు. బ్యాంక్ ఆఫర్ కింద మరో రూ. 2000 కూడా తగ్గింపు లభిస్తుంది. ఇది అత్యాధునిక సాంకేతికతతో వస్తుంది. ఆవిరి కూడా వస్తుంది. ఇదే ఆరబెట్టేస్తుంది.వర్ల్ పూల్ 7కేజీ ఇన్వర్టర్ ఆటోమేటిక్ వాషర్ మెషీన్.. ఇది కాస్త పెద్ద కుటుంబాలకు కూడా సరిపోతుంది. దీనిపై 23శాతం తగ్గింపును అందిస్తుంది. రూ. 35,250 విలువైన ఈ వాషింగ్ మెషీన్ ను కేవలం రూ. 26,990కి కొనుగోలు చేయొచ్చు. బ్యాంక్ ఆఫర్ కింద మరో రూ. 2000 కూడా తగ్గింపు లభిస్తుంది. ఇది అత్యాధునిక సాంకేతికతతో వస్తుంది. ఆవిరి కూడా వస్తుంది. ఇదే ఆరబెట్టేస్తుంది.ప్యానసోనిక్ 8కేజీ ఆటోమేటిక్ వాషింగ్ మెషీన్.. పెద్ద కుటుంబాలకు సరిగ్గా సరిపోయే ఈ వాషింగ్ మెషీన్ పై అమెజాన్లో మీకు 20శాతం తగ్గింపు లభిస్తుంది. క్రెడిట్ కార్డుపై మరో రూ. 750 తక్షణ తగ్గింపు లభిస్తుంది. దీనిలో ఆవిరి యంత్రం, డైనమిక్ స్పిన్ ఫీచర్లతో వస్తుంది. స్టీమ్ టెక్నాలీ బట్లపై మొండి మరకలను తగ్గిస్తుంది. చైల్డ్ లాక్ సదుపాయం ఉంటుంది. దీని ధర రూ. 32,990గా ఉంది. ప్యానసోనిక్ 8కేజీ ఆటోమేటిక్ వాషింగ్ మెషీన్.. పెద్ద కుటుంబాలకు సరిగ్గా సరిపోయే ఈ వాషింగ్ మెషీన్ పై అమెజాన్లో మీకు 20శాతం తగ్గింపు లభిస్తుంది. క్రెడిట్ కార్డుపై మరో రూ. 750 తక్షణ తగ్గింపు లభిస్తుంది. దీనిలో ఆవిరి యంత్రం, డైనమిక్ స్పిన్ ఫీచర్లతో వస్తుంది. స్టీమ్ టెక్నాలీ బట్లపై మొండి మరకలను తగ్గిస్తుంది. చైల్డ్ లాక్ సదుపాయం ఉంటుంది. దీని ధర రూ. 32,990గా ఉంది.



# ‘విశ్వంభర’ పోస్టర్ వచ్చేసింది

పద్మ విభూషణ్ పురస్కార గ్రహీత, మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుగుతున్న వేళ.. ఫ్యాన్స్‌లో మరింత జోష్ నింపేందుకు విశ్వంభర ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసింది యూవీ క్రియేషన్స్ సంస్థ. మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న భారీ సోషియో ఫాంటసీ ఫిల్మ్ ‘విశ్వంభర’. ‘బింబిసార’ విజయం తర్వాత వశిష్ఠ మల్లిడి దర్శకత్వం వహిస్తున్న చిత్రమిది. విక్రమ్, వంశీధర్ రెడ్డి, ఉప్పలపాటి ప్రమోద్ నిర్మాతలు. త్రిష, ఆషిక రంగనాథ్ ఈ సినిమాలో హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఈ రోజు చిరంజీవి బర్త్ డే సందర్భంగా, అభిమానులకు కానుకగా ఫస్ట్ లుక్ విడుదల చేశారు. ఈ పోస్టర్ చూస్తుంటే వావ్ అనిపిస్తుంది. పోస్టర్ లో చిరంజీవి త్రిశూలం పట్టుకొని ఓ భారీ కొండపై కొత్త లోకంలోకి వెళ్తున్నట్టు ఉంది. పోస్టర్ చూస్తేనే సినిమా దానికి తగ్గట్టు ఉండబోతుందని తెలుస్తుంది. ఇక మెగాస్టార్ పుట్టిన రోజున ఇలాంటి పవర్ ఫుల్ పోస్టర్ రిలీజ్ చేయడంతో ఈ పోస్టర్ వైరల్ గా మారింది. ఇక ఈ సినిమా సంక్రాంతి కానుకగా 2025 జనవరి 10 న రిలీజ్ కాబోతుంది.

# ఓవర్ నైట్‌లో బ్యూటీ తలరాతే మారిపోయింది

ఇమాన్వీ ఇస్మాయిల్... మొన్నటి వరకు ఈ పేరు పెద్దగా ఎవరికీ పరిచయం లేదు. అయితే ఒక్క ఫొటోతో ఈ బ్యూటీ తలరాతే మారిపోయింది. ఓవర్ నైట్‌లో క్రేజీ హీరోయిన్‌గా మారిపోయింది. ప్రభాస్, హనురాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న సినిమాలో ప్రభాస్‌కు జోడిగా.. ఇమాన్వీ ఇస్మాయిల్ నటిస్తోన్న విషయం తెలిసిందే. అప్పటి వరకు కేవలం యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్‌లకు మాత్రమే పరిమితమైన ఈ బ్యూటీపై ఒక్కసారిగా ఇండస్ట్రీ దృష్టి పడింది. సీతారామం చిత్రంతో మృణాల్‌ను తెలుగు ప్రేక్షకులకు పరిచయం చేసిన హను రాఘవపూడి, ఇప్పుడు మరో బ్యూటీని ఇండస్ట్రీకి పరిచయం చేస్తున్నాడు. ఇటీవల సినిమా పూజా కార్యక్రమంలో ప్రభాస్‌తో దిగిన ఫొటోతో ఇమాన్వీ ఒక్కసారిగా ట్రెండింగ్‌లోకి వచ్చింది. ఒక్కసారిగా ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ బ్యూటీ ఫాలోవర్ల సంఖ్య ఏకంగా లక్ష మంది ఫాలోవర్లు పెరిగిపోయారు. దీంతో ఇప్పుడు ఎక్కడ చూసినా ఈ బ్యూటీ గురించే చర్చ నడుస్తోంది. ఇంకా సినిమా షూటింగ్ కూడా ప్రారంభమవ్వకముందే ఇమాన్వీకి ఆఫర్లు క్యూ కడుతున్నాయని తెలుస్తోంది. బడ నిర్మాతాలు తమ తదుపరి చిత్రాల్లో హీరోయిన్‌గా ఇమాన్వీని తీసుకోవడానికి అప్పుడే ప్రయత్నాలు ముమ్మరం చేశారని తెలుస్తోంది. అయితే ప్రభాస్‌తో సినిమా పూర్తయ్యేంత వరకు మరో సినిమాకు అంగీకరిచకూడదని దర్శకుడు హను రాఘవపూడి ఒక కండిషన్ పెట్టాడని సమాచారం. అంతేకాకుండా మైత్రీ మూవీ మేకర్స్ వరుసగా మూడు సినిమాలు తమ ప్రొడక్షన్ హౌజ్‌లోనే చేసేలా అగ్రీమెంట్ చేసుకున్నారని కూడా



వార్తలు వస్తున్నాయి. ఏది ఏమైనా ఈ బ్యాటీ లైఫ్ మాత్రం ఒక్క రోజులోనే మారిపోయిందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ఇకా సినిమా షూటింగ్ కూడా మొదలవ్వకముందే.. ఇమాన్వీకి వరుస ఆఫర్లు క్యూ కడుతున్నట్లు వార్తలు వస్తుండడంతో రాత్రికి రాత్రి ఈ బ్యూటీ ఓవర్‌నైట్ స్టార్‌గా మారిపోయింది. మరి ప్రభాస్ సినిమా తర్వాత ఇమాన్వీ క్రేజ్ ఎంతలా పెరుగుతుందో చూడాలి. ఇదిలా ఉంటే ప్రభాస్, హను రాఘవపూడి కాంబినేషన్‌లో వస్తున్న సినిమాను స్వాతంత్రానికి ముందు జరిగిన సంఘటనల నేపథ్యంలో తెరకెక్కిస్తోన్న విషయం తెలిసిందే. ఈ సినిమాకు సంబంధించి విడుదల చేసిన కాన్సెప్ట్ ఫొటో సినిమాపై అంచనాలను భారీగా పెంచేసింది.

# మంచి ఛాన్స్ వదులుకున్న అల్లు అర్జున్..!



అల్లు అర్జున్ ఏదైనా ఈవెంట్ కి పాల్గొంటే చాలు అయన ఏం మాట్లాడతాడో అని అసక్తి మొదలైంది. ముఖ్యంగా మెగా వర్సెస్ అల్లు అంటూ ఫ్యాన్స్ మధ్య జరుగుతున్న ఈ గొడవల గురించి అయన ఏదైనా స్పందిస్తారా అని ఎదురుచూస్తారు. లేటెస్ట్ గా సుకుమార్ వైఫ్ తబిత సమర్పణలో రావు రమేష్ లీడ్ రోల్ లో తెరకెక్కిన మారుతి నగర్ సుబ్రమణ్యం ప్రీ రిలీజ్ ఈవెంట్ కు అల్లు అర్జున్ గెస్ట్ గా వచ్చాడు. తను మైక్ అందుకున్న ప్రతిసారీ తన ఆర్మీ గురించి చెప్పడం కామనే. ఈసారి కూడా స్పీచ్ లో తన ఫ్యాన్స్‌ని బంగారం అంటూ వారిని ఖుషి చేశాడు అల్లు అర్జున్. ఐతే ఈ ఈవెంట్ లో అల్లు అర్జున్ ఒక గొప్ప అవకాశాన్ని వదులుకున్నాడని చెప్పొచ్చు. అదెలా అంటే ఎలాగు ఈవెంట్ సొంత వాళ్లదే అన్నట్టు కాబట్టి ఈవెంట్ లో నేడు జరుపుకునే మెగాస్టార్ చిరంజీవి బర్త్ డే గురించి ప్రస్తావించి ఒక మెగా విష్ అందిస్తే సరిపోయేది. అల్లు అర్జున్ ఎంత పెద్ద స్టార్ అయినా చిరంజీవికి అభిమానే కాబట్టి మెగా ఫ్యాన్స్ అతన్ని ఎటాక్ చేయడం గురించి అలోచించే వారు. అలా కాకుండా ఈవెంట్ లో హీరోలను చూసి హీరో అయిన వాళ్లు ఉన్నారు. కానీ ఫ్యాన్స్ ని చూసి హీరో అయ్యానంటూ అల్లు అర్జున్ చెప్పుకొచ్చాడు. అంతేకాదు తన ఫ్రెండ్స్ కోసం తాను నిలబడతానని.. వారి కోసం ఎక్కడికైనా వెళ్తానని చెప్పాడు. అంటే ఇన్ డైరెక్ట్ గా అల్లు అర్జున్ తన స్నేహితుడు వైసీపీ నేత శిల్పా రవి కోసం వెళ్లడం గురించి మళ్లీ చెప్పుకొచ్చాడని ఆడియన్స్ కు అర్థమైంది. అసలే సోషల్ మీడియాలో ఈ ఇష్యూపై మెగా, పవర్ ఫ్యాన్స్ అంతా గరం గరంగా ఉంటే ఇప్పుడు మళ్లీ స్నేహితుల కోసం నేను నిలబడతా అని అల్లు అర్జున్ చెప్పడంపై అయన ఏం చెప్పదలచుకున్నాడో అర్థమైంది. ఐతే నిన్న ఈవెంట్ లో మర్చిపోయాడా లేదా కావాలని స్కిప్ చేశాడా అన్నది పక్కన పెడితే నేడు చిరు బర్త్ డే సందర్భంగా మెగాస్టార్ చిరంజీవికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపాడు అల్లు అర్జున్. చిరు అభిమాని అన్నది నైట్ ఈవెంట్ లో గుర్తురాలేదా ఇప్పుడు గుర్తొచ్చిందా అంటూ రకరకాల కామెంట్స్ పెడుతున్నారు. ఐతే వాళ్ల మధ్య ఏం జరుగుతుంది ఏంటి అన్నది పక్కన పెడితే.. అల్లు అర్జున్ ఫ్యాన్స్ విషయంలో చేస్తున్న కామెంట్స్ మాత్రం మెగా ఫ్యాన్స్ హర్ట్ అయ్యేలా చేస్తున్నాయి. మరి ఈ గొడవకు ఫుల్ స్టాప్ ఎప్పుడు ఎవరు పెడతారన్నది చూడాలి.



# చీరలో మిల్కీ బ్యూటీ గ్లామర్ బ్లాస్ట్

స్టార్ హీరోయిన్ తమన్నా సౌత్ మరియు బాలీవుడ్ పరిశ్రమల్లో మంచి క్రేజ్ ని సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. కథానాయికగా ఎన్నో సక్సెస్‌ఫుల్ సినిమాలు చేసిన అమె గత కొంతకాలంగా స్పెషల్ సాంగ్స్ తోనూ ప్రేక్షకులను అలరిస్తోంది. తనకు ఉన్న గ్రేస్‌ఫుల్ డ్యాన్స్ స్కిల్స్ తో ఏ సినిమాలో ఐటెం సాంగ్ చేసినా, సినిమా హిట్ అయ్యే అవకాశం పెరుగుతుందని అనిపిస్తుంటుంది. కెరీర్ మొదట్లోనే, బెల్లంకొండ శ్రీనివాస్ హీరోగా నటించిన ‘అల్లుడు శీను’ చిత్రంలోని “లబ్బర్ బొమ్మ” పాటలో తన డ్యాన్స్ తో ప్రేక్షకులను ఎట్రాక్ట్ చేసింది. తర్వాత “జై లవకుశ”, “గని”, “స్పీడున్నోడు” వంటి చిత్రాలలో చేసిన స్పెషల్ సాంగ్స్ కూడా ప్రేక్షకులను విపరీతంగా అకర్షించాయి. అయితే, అ మధ్య విడుదలైన సూపర్ స్టార్ రజినీకాంత్ “జైలర్” సినిమాలోని “నువ్వు కావాలయ్యా” పాటలో తమన్నా గ్లామర్ షోతో మరోసారి తన ప్రత్యేకతను చూపించింది. ఈ పాటకు వచ్చిన సక్సెస్ సినిమాకు ముందస్తు హైప్ ను పెంచడంలో కీలక పాత్ర పోషించింది. అంతే కాదు, తమన్నా పెంచిన గ్లామర్ డోస్ వల్ల పాట ట్రెండింగ్ లో నిలిచింది. తాజాగా తమన్నా మరో స్పెషల్ సాంగ్ తో సందడి చేసిన విషయం తెలిసిందే. ఈసారి బాలీవుడ్ లో స్త్రీ 2 మూవీలో “అజ్ కా రాత్” అనే స్పెషల్ సాంగ్ లో చిందులేసింది. 2018లో విడుదలైన ‘స్త్రీ’ మూవీలో నోరా ఫతేహి ఐటెం సాంగ్ చేస్తే, ఇప్పుడు సీక్వెల్ లో తమన్నా గ్లామర్ తో అదరగొట్టింది. ఇక సోషల్ మీడియాలో కూడా అమ్మడు తన గ్లామర్ తో ట్రెండ్ అవుతోంది. రీసెంట్ గా ఫొటో షూట్ లో అమ్మడు చీరలో మాయ చేసేసింది. ఒక స్టిల్ లో చీరకొంగు పై అలా నీళ్ళు చల్లుతూ కనిపించింది. గతంలో ఎన్నోసార్లు గ్లామర్ స్టిల్స్ ఇచ్చిన అమ్మడు ఈ రేంజ్ లో మ్యాజిక్ చేయలేదని కొందరు పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు. ప్రస్తుతం తమన్నా పలు చిత్రాలలో నటిస్తూ, స్పెషల్ సాంగ్స్ తోనూ దూసుకెళ్తోంది. అయితే, గ్లామర్ సాంగ్స్ కన్నా కొత్త కథాంశాలున్న చిత్రాల్లో నటనకు ప్రాధాన్యత ఇస్తే, అమె కెరీర్ మరింత మెరుగ్గా ఉంటుందని అభిప్రాయపడుతున్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038